నవతెలంగాణ 1

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం 24 ఏప్రిల్ 2023

సీఎం సారూ.. మా గోడు ఆలకించండి

- సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్
- ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పనులతో బండచాకిరీ
- సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె పోరాటం
- సీఎం, మంత్రులకు వినతులు: జి.సాయిలు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వినూత్న పద్ధతుల్లో నిరసనలు



'ముఖ్యమంత్రి కేసీఆర్ సారూ.. మా గోడు ఆలకించండి. మాతో ఏళ్ల తరబడిగా ఆన్‌లైన్ ఆఫ్‌లైన్ పేరిట బండచాకిరీ చేయిస్తున్నారు. స్వయం సహాయక సంఘాల కార్యక్రమాలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని కూడా క్షేత్ర స్థాయిలో ప్రజలకు చేరవేసే పనులను మేమే చేస్తున్నాం. మా జీతం పెంచుతామని సీఎంగా మీరిచ్చిన హామీ ఏళ్లు గడిచినా అమలు కాలేదు. పెండింగ్ సమస్యల్ని పరిష్కరించాలని గతంలో ఆందోళన చేశాం. ప్రభుత్వం స్పందించ లేదు. అందుకే మళ్లీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో నిరవధిక సమ్మె చేపట్టాం. తాడాపేడో తేల్చుకునే వరకు ఉద్యమించి తీరుతం' ఇదీ.. ఇందిరా క్రాంతి పథంలో పనిచేస్తున్న వీవోఏల ఆవేదన.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర వ్యాప్తంగా సెర్ప్ పరిధిలో 17608 మంది వీవోఏలు పని చేస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సంగారెడ్డి జిల్లాలో 584 మంది, సిద్దిపేటలో 530 మంది, మెదక్‌లో 420 మంది ఉన్నారు. సంగారెడ్డి జిల్లాలో 19795 స్వయం సహాయ సంఘాలుండగా వీటిల్లో 19.10 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. సిద్దిపేట జిల్లాలో 18242 మహిళా సంఘాల్లో 18.56 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. మెదక్ జిల్లాలో 12400 స్వయం సహాయక సంఘాలుండగా వాటిల్లో 12.90 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 50437 స్వయం సహాయ సంఘాలుండగా వాటిల్లో 50.56 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. వీరందరినీ ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడమే కాకుండా సంఘాల నిర్వహణ కూడా వీవోఏలే చూస్తున్నారు.

జీతం రూ.3,900

వీవోఏలు సెర్ప్ పరిధిలో పనిచేస్తారు. వీరంతా రోజువారిగా స్వయం సహాయ సంఘాల్ని ఏర్పాటు చేయాలి. ఎస్‌హెచ్‌జీ గ్రూపుల సమావేశాలు నిర్వహించాలి. వారికి ఆర్థిక అవసరాల కోసం బ్యాంకులు, స్త్రీ నిధి, సీఐఎఫ్ ద్వారా రుణాలిప్పించాలి. రుణాలు పొందిన మహిళలు రెగ్యులర్‌గా నెల వారి కిస్తీ వాయిదాలు చెల్లించేలా చూడాలి. ఎవరైన అప్పులు చెల్లించకపోతే వారికి అవగహన కల్పించి కట్టేలా చూడాలి. అప్పులు తీసుకున్న వారితో చిరువ్యాపారాలు పెట్టించి వాటిని సక్రమంగా నిర్వహించేలా శిక్షణ కల్పించాలి. మహిళా సంఘం సభ్యుల పిల్లలు చదువుకుంటే వారికి ఉద్యోగాల కోసం శిక్షణ ఇప్పించాలి. జీవన్ జ్యోతి, సురక్ష వంటి బీమా పథకాల్లో వారిని చేర్పించాలి. ఒక్కో గ్రామంలో 30 వరకు ఎస్‌హెచ్‌జీ సంఘాలుంటాయి. వాటితో పాటు గ్రామ సంఘం ఉంటుంది. ఈ సంఘాల కార్యక్రమాలు, సమావేశాలు, మినిట్స్, తీర్మానాలు, రుణాల అప్పుల చెల్లింపులకు సంబంధించిన రికార్డులన్నీ రాయాలి. వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. రోజువారిగా సెర్ప్‌కు అందజేయాలి. వీటితో పాటు ప్రభుత్వం అమలు చేసే హరిత హారంలో మొక్కలు నాటించడం, కంటి వెలుగులో పరీక్షలు చేయించడం, పరిసరాల పరిశుభ్రతపై అవగహన కల్పిస్తారు.

ప్రధాన డిమాండ్లు ఇవే..

అనేక రకాల పనులు చేస్తున్న వీఓఎలకు కేవలం రూ.3900 గౌరవ వేతనం సెర్ప్ నుంచి ఇస్తున్నారు. వీఓఎలకు రూ.10 వేల వేతనం పెంచుతామని ప్రభుత్వం హామీ ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా నేటికీ అమలు కాలేదు. కనీస వేతన జీవో ప్రకారం రూ.26 వేల వేతనం ఇవ్వాలి. వేతన పెంపుతో పాటు వీఓఎలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నారు. రూ.10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సదుపాయం కల్పించాలిని డిమాండ్ చేస్తున్నారు. ఆన్‌లైన్ పనుల రద్దు, సెర్ప్ నుంచి గుర్తింపు కార్డులు, యూనిఫాం, మహిళా సంఘాల సభ్యులకు రూ.5 లక్షల బీమా సదుపాయం, బ్యాంకు వీఎల్ఆర్, శ్రీనిధి వీఎల్ఆర్ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అభయహస్తం డబ్బులు తిరిగి అందరికీ ఇవ్వాలని, ప్రతి గ్రామంలో సంఘానికి స్వంత భవనం నిర్మించాలని కోరుతున్నారు.

సీఎం, మంత్రి స్పందించకపోతే ఉద్యమం



సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్పందించి వీవోఏల సమస్యల్ని సానుకూలంగా పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం. ఇప్పటి గతంలో మూడు రోజుల పాటు కలెక్టరేట్ల వద్ద ఆందోళన చేశాం. అయినా పట్టించుకోలేదు. మళ్లీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఏడు రోజులుగా ఆందోళనలు జరుగుతున్నాయి. వీవోఏల సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ మంత్రి దయాకర్‌రావుకు ఆదివారం లేఖ రాశాం. సోమవారం వంటావార్పు, ఆ తర్వాత వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపడతాం. వీవోఏల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి. ఇతర సమస్యల్ని పరిష్కరించాలి.

- జి.సాయిలు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి

పోరాటాలు ఉధృతం



వీఓఎల సమస్యల్ని పరిష్కరించాలని మార్చి నెలలో మూడు రోజుల పాటు సమ్మె పోరాటం చేపట్టాం. ఈ నెలలో ఏడు రోజులుగా నిరవధిక సమ్మె పోరాటం కొనసాగుతుంది. రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల్లో వీవోఏలు ఆందోళనలో పాల్గొంటున్నారు. ప్రభుత్వం సందించట్లేదు. ఈ సారి మా న్యాయమైన సమస్యలు పరిష్కారం అయ్యేంద వరకు పోరాటం కొనసాగిస్తాం. 10 ప్రధాన డిమాండ్లతో ఈ పోరాటం జరుగుతుంది. వీఓఎలతో పాటు ఎస్‌హెచ్‌జీ సభ్యులు కూడా మా పోరాటంలో కలిసి వస్తారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించని ఎడల రాబోయే కాలంలో మరింత ఉధృతమైన పోరాటాలు చేస్తాం.

- ఎం.నగేష్, ఐకేపీ వీవోఏల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ జహీరాబాద్



రాష్ట్ర ఏర్పడిన అనంతరం ఆర్టీసీని మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో విధాల ప్రయత్నాలు చేస్తుందని ఎమ్మెల్యే మాణిక్యరావు అన్నారు. జహీరాబాద్ లాంటి మారుమూల డిపోకు డీలక్స్ బస్సులను పంపించడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. ఆదివారం జహీరాబాద్ బస్ డిపోలో నూతనంగా 3 బస్ సర్వీస్‌లను హైదరాబాద్ నుండి బీదర్‌కు, సంగారెడ్డి, సాదాశివపేట 2 స్టాప్‌బస్ సర్వీస్ లను ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివ కుమార్ గారితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో డీఎం రజిని కృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

లేగ దూడలకు డోలారోహణం

నవ తెలంగాణ మెదక్ టౌన్



ఇటీవల జన్మించిన రెండు లేగ దూడలకు మెదక్ పట్టణంలోని స్థానిక సత్యసాయి మందిరంలో ఆదివారం సాయంత్రం డోలారోహణం నిర్వహించారు. ఇష్టంగా పెంచుకుంటున్న ఆవులు రెండు లేగ దూడలకు జన్మనిచ్చిందని కొత్త చంద్రకళ ప్రభాకర్ తెలిపారు. దీంతో వాటికి శాస్త్రోక్తంగా సత్య సాయి మందిరంలో డోలారోహణ కార్యక్రమం నిర్వహించి వాటికి సాయిరాం, నందిని అని నామకరణం చేశారు. అనంతరం వచ్చిన బంధుమిత్రులకు, సత్యసాయి భక్తులకు అన్నదాన చేశారు.

మే డే వేడుకలను విజయవంతం చేయండి : ఎమ్మెల్యే

నవ తెలంగాణ-పటాన్‌చెరు



ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకలను విజయవంతం చేయాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని మే 1వ తేదీన రామచంద్రపురం డివిజన్ పరిధిలోని లక్ష్మీ గార్డెన్స్‌లో నియోజకవర్గస్థాయి మే డే వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆదివారం సాయంత్రం పటాన్ చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి బీఆర్‌టీయూ ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరుందిన పటాన్ చెరు నియోజకవర్గంలోని కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామని తెలిపారు. కార్మికులకు ప్రభుత్వం తరపున అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.నూతన పారిశ్రామిక విధానంతో ప్రపంచ స్థాయి పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయన్నారు. ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు, క్యాజువల్ కార్మికులకు మెరుగైన జీతభత్యాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఆరు లక్షల రూపాయల ప్రమాద బీమా అందజేస్తున్నామని తెలిపారు. మే 1న రామచంద్రపురం డివిజన్ పరిధిలోని లక్ష్మీ గార్డెన్స్ లో నియోజకవర్గస్థాయి లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ప్రతి పరిశ్రమ నుండి కార్మికులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు శివశంకర్, ఈఎస్ఐ బోర్డు మెంబర్ రమణారెడ్డి, రాష్ట్ర నాయకులు వరప్రసాద్ రెడ్డి, పరిశ్రమల ప్రతినిధులు వెంకట్రావు, మాధవరావు, భాస్కర్ రెడ్డి, అర్జున్, సతీష్, శివ, బాల్రెడ్డి, పద్మ, భూపాల్ రెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు
- మేడే రోజున కార్మిక భవనానికి పునాది

నవ తెలంగాణ - సిద్దిపేట

దివ్యాంగుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉదయం 50 మంది దివ్యాంగులకు ట్రై స్కూటీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రూపాయి ఖర్చు లేకుండా ట్రై స్కూటీలను అందిస్తున్నదని తెలిపారు. సీఎం కేసీఆర్ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దివ్యాంగులకు రూ.3 వేలు పింఛన్లు ప్రతినెలా అందిస్తున్నారని పేర్కొన్నారు. డబుల్ ఇంజన్ సర్కారుగా ప్రగల్భాలు చెబుతున్న బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో దివ్యాంగులకు కేవలం రూ.500, రూ.600 మాత్రమే పింఛన్లు ఇస్తున్నారని అన్నారు. వికలాంగులను స్వయం ఉపాధి కోసం లక్ష రూపాయల రుణాలను, ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ చేసుకున్న వారికి లక్ష రూపాయలు కల్యాణ లక్ష్మీ కింద లక్ష రూపాయలు , మూడు లక్షల రూపాయల ప్రభుత్వం నుండి ఆదుకుంటున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ వికలాంగుల సంక్షేమానికి పని చేస్తున్నారని, కొంతమంది సోషల్ మీడియాలో నిన్న మొన్న పచ్చి అవాక్కులు, చెవాక్కులు మాట్లాడుతున్నారని వారికో మీరంతా చెంప మీద కొట్టేలా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బట్ట కాల్చి మీదేసే విధంగా ఇష్టారీతిగా గోబెల్స్ ప్రచారాన్ని చేస్తున్న వారిని ప్రజలే తరిమికొట్టాలన్నారు. సీఎం కేసీఆర్ వల్లే నేడు వికలాంగులకు అన్ని రకాలుగా సౌకర్యాలు లభిస్తున్నాయన్నారు. ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందుతున్న వారు కేసీఆర్ కు అండగా ఉండి ఆశీర్వదించాలన్నారు. తప్పుడు ప్రచారాలు చేసే వారి పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని కోరుతూ.. సద్దితిన్న రేవు తలవాలని, సాయం చేసిన వారిని గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యుడు పాల సాయిరాం, మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజిత- వేణుగోపాల్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సిద్దిపేటలో మేడే రోజున కార్మిక భవనానికి పునాది

మేడే రోజును పురస్కరించుకుని కార్మికులందరికీ రూ.2 కోట్లతో సిద్దిపేటలో కార్మిక భవనం నిర్మాణం కోసం శంకుస్థాపన చేసుకోబోతున్నట్లు మంత్రి హరీశ్ రావు తెలిపారు. లేబర్ కార్డులు ద్వారా పది రకాల సాయం అందనున్నదని చెప్పారు. సభ్యత్వం తీసుకుంటే అన్నీ అర్హతలు లభిస్తాయని తెలిపారు. ఇప్పటికే సిద్దిపేటలో 10 వేల మంది సభ్యత్వం తీసుకున్నారని, ఇంకా చాలా మంది సభ్యత్వం తీసుకోని వారు తీసుకోవాలని కోరారు.

రాష్ట్రంలో మొట్టమొదటి డేకేర్ కీమో థెరపీ సెంటర్





రాష్ట్రంలో మొట్టమొదటి డే కేర్ కీమో థెరపీ సెంటర్‌ను సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట సర్వజన ఆసుపత్రిలో డే కేర్ కీమో థెరపీ సెంటర్‌ను మంత్రి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేటతో పాటు ఖమ్మం, కరీంనగర్, వనపర్తి, సిరిసిల్లలో వీటిని మంజూరు చేసుకున్నామని, క్రమంగా ఎనిమిది మెడికల్ కాలేజీల్లో, ఆ తర్వాత 33 జిల్లాల్లో ఏర్పాటు చేసుకునేలా ప్రణాళిక ఉందన్నారు. కేన్సర్ వ్యాధి తీవ్రత ఉన్న పేషంట్లకు హైదరాబాద్ దాకా వెళ్లకుండానే, జిల్లాలోనే కీమో తెరపి సేవలు పొందుతారనీ, ఇక్కడి సెంటర్ లో 4 పడకలు ఉంటాయనీ తెలిపారు. ఎంఎన్ జే కేన్సర్ ఆసుపత్రిలో శిక్షణ పొందిన ఒక మెడికల్ ఆఫీసర్, ఇద్దరు స్టాఫ్ నర్స్ లు ఉంటారనీ తెలిపారు. 60 రకాల మందులు ఇక్కడ అందుబాటులో ఉంటాయనీ, ఎం ఎం జే, నిమ్స్ ఆసుపత్రులు రిఫర్ చేసిన కేన్సర్ పేషెంట్లు ఇక్కడ కీమో థెరపీ సేవలు పొందవచ్చనీ అన్నారు. ఒక్కో సైకిల్ (చికిత్స) నిర్వహించడానికి సగటున 5-6 గంటల సమయం పడుతుందనీ, ఒక్కో సైకిల్ కి కార్పొరేట్ ఆసుపత్రిలో కనీసం రూ.40 వేల నుండి రూ.50 వేల ఖర్చు అవుతుందనీ, మొత్తంగా రూ.4 లక్షల విలువైన వైద్యం మీ చెంతనే ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. కేన్సర్ ప్రాథమిక దశలో గుర్తించక పోవడం వల్ల, వ్యాధి ముదిరిన దశలో ఆసుపత్రికి వస్తున్నారనీ, దీంతో తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో ఆసుపత్రులకు చేరుతున్నారనీ అన్నారు. మారుమూల ప్రాంతాలకు సైతం మొబైల్ స్క్రీనింగ్ సేవలు చేరువ చేస్తున్నామని, ద్వారా వ్యాధుని ముందు తెలుసుకోవచ్చు అని అన్నారు. 2014-15 లో 69 కోట్లు ఖర్చు చేస్తే, గతేడాది 120 కోట్ల దాకా ఖర్చు చేసామనీ, తెలంగాణ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు రు. 800 కోట్లు ఖర్చు చేసిందనీ తెలిపారు. ఢిల్లీలో నీ ఎయిమ్స్ తరహాలో రోబోటిక్ సర్జరీ చేసే ఎనిమిది అత్యాధునిక మాడ్యులర్ థియేటర్ల ప్రత్యేక బ్లాక్ నీ ఎం ఎన్ జే లో ఏర్పాటు చేసుకున్నామన్, ప్రస్తుతం నిమ్స్, ఎం ఎన్ జేలో ఆరోగ్య శ్రీ కింద ఉచితంగా ఎముక మూలుగ మార్పిడి (బోన్ (ట్రాన్స్ ప్లాంటేషన్) శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయనీ తెలిపారు. ప్రజలలో అవగాహన కల్పించి కాన్సర్ రాకుండా అలవాట్లు మార్చు కోవడం పై చైతన్యం చేస్తామన్నారు. క్యాన్సర్ బారిన పడకుండా ఉండాలంటే.. ఆరోగ్యకరమైన జీవితం అలవాటు చేసుకోవాలనీ, మూడింట రెండొంతుల క్యాన్సర్లు మన గతి తప్పిన ఆహార అలవాట్లు, పరిసరాల ప్రభావంతో ముడిపడినవే అని అన్నారు. సిగరెట్లు, బీడీలు, చుట్ట, గుట్కా, జర్దా లకు దూరంగా ఉండాలనీ, వీలైనంత వరకు శాకాహారం తినటం మేలనీ, మాంసాహారులైతే మితం పాటించాలనీ, శారీరక శ్రమ, వ్యాయామం చేయడం వంటివి చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ రోజా శర్మ, ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బ్రాండెడ్ కంపెనీల పేరుతో మోసం

- ఆక్వాఫిన కంపెనీ వాటర్ తాగుతున్నారా.. జాగ్రత్త
- బ్రాండెడ్ కంపెనీల పేరుతో మార్కెట్‌లోకి కలుషిత వాటర్ బాటిల్స్ సరఫరా
- హెూటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బిర్యానీ సెంటర్లు, కిరాణా షాపులే టార్గెట్‌గా బిజినెస్
- జిల్లాలో ఆక్వాఫిన కంపనీ వాటర్ బాటిల్స్‌పై పెరుగుతున్న ఫిర్యాదులు

బ్రాండెడ్ కంపెనీల పేరుతో మార్కెట్‌లోకి ఆక్వాఫిన కంపనీ కలుషిత వాటర్ బాటిల్స్ చెలామణి అవుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. హెూటళ్లు, ఫాస్ట్‌ఫుడ్, బిర్యానీ సెంటర్లు, కిరాణా షాపులే టార్గెట్‌గా కలుషిత బాటిళ్లతో బిజినెస్ చేస్తున్నారు. నీటితోనే సంపూర్ణ ఆరోగ్యమని మన పెద్దలు చెప్పిన మాటను క్యాష్ చేసుకుని ఈ కంపెనీ జోరుగా దందా సాగిస్తోంది. ధనార్జనే ధ్యేయంగా అక్రమాలకు పాల్పడుతున్నారు. ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావ్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట జిల్లాలో ఇలాంటి ఘటనలు జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందని పలువురు వాపోతున్నారు. కలుషిత నీటిని సరఫరా చేస్తున్న ఆక్వాఫిన కంపెనీపై చర్యలు తీసుకోవాలని, ఆ కంపెనీని సీజ్ చేయాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

నవతెలంగాణ-దుబ్బాక రూరల్: సహజ సిద్ధంగా లభించే నీటిలోనే అనేక పోషక లవణాలు ఉంటాయి. ఆ పోషక లవణాలే మానవ మనుగడకు దోహదపడతాయి. మన పూర్వీకులు నీటిని బావుల నుంచి తీసుకొచ్చి వాడుకునే వారు. గత పదిహేనేళ్ల క్రితం గొట్టపు బావులు, బోరింగుల ద్వారా నీటిని తీసుకుచ్చి వినియోగించారు. కాలక్రమేనా టెక్నాలజీ అభివృద్ధి చెందడంతో నీటిని శుద్ధి చేసి బాటిళ్లలో వినియోగిస్తున్నారు. వ్యాపారులు కిన్లీ, టాటా, బిసలారీ, బయిల్లే, హిమాలయ లాంటి బ్రాండెడ్ కంపెనీలు వాటర్ బాటిళ్లను మార్కెట్‌లోకి చెలామణి చేస్తూ వ్యాపారాలు చేస్తున్నారు. కొందరు వ్యాపారస్తులు ఉమ్మడి మెదక్ జిల్లా (సంగారెడ్డి)లో ఆక్వాఫిన కంపనీ వ్యాపార కార్యకలాపాలు సాగిస్తూ లక్షలు గడిస్తున్నారు. సంగారెడ్డి నుండి సిద్దిపేట జిల్లాకు ఈ ఆక్వాఫిన కంపనీ వాటర్ బాటిల్స్ డిస్ట్రీబూట్ చేస్తున్నారు. సిద్దిపేట జిల్లా డిస్ట్రీబూటర్ నుండి సిద్దిపేట పరిసర ప్రాంతాలతో పాటు ఇతర మండలాలకు ఈ వాటర్ బాటిళ్లు నిత్యం సరఫరా అవుతున్నాయి. జిల్లాలో ఈ కంపెనీ బాటిల్స్‌పై అనేక ఆరోపణలున్నా... విషయం భయటకు రాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అక్బుర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.


సరఫరా ఈ ఏరియాల్లోనే..

సిద్దిపేట జిల్లాతో పాటు పరిసర మండలాలలో ఈ బాటిళ్లు హెూటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు , బిర్యానీ సెంటర్లు, కిరాణా షాపులే, వైన్స్, బార్లకు నిత్యం సరఫరా చేస్తున్నారు. ఐతే ప్రస్తుతం వేసవికాలం కావడంతో ప్రజలు దాహం తీర్చడానికి చాలామంది ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ కొని నీళ్లు తాగడం అనేది సర్వసాధారణమైంది. అత్యవసర పరిస్థితుల్లోనే కాకుండా, అనవసర పరిస్థితుల్లో ఈ బాటిల్స్ చాలామంది ఉపయోగిస్తున్నారు. కలుషిత నీరు తాగడం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని వైద్యులు అంటున్నారు. అక్బురుపేట భూంపల్లి మండల కేంద్రంలోని సాయిదర్శిని హెూటల్‌అండ్ బిర్యానీ సెంటర్లో ఓ వ్యక్తి దాహం తీర్చుకోవడానికి వాటర్ బాటిల్ కొనుగోలు చేశాడు. హెూటల్ యజమాని ఆక్వీఫీన బాటిల్ ఇవ్వగా వినియోగదారుడు ఎమ్మార్వో ఆఫీస్‌లో బాటిల్ ఇప్పి వాటర్ తాగాడు. నీరు దుర్వాసన, కలుషితం అయినట్లు గమనించిన బయట పారబోశాడు. తనతో పాటు ఆ బాటిల్ నీరు తాగిన స్నేహితుడికి తీవ్ర కడుపు నొప్పి రావడంతో దగ్గర్లోని ఆస్పత్రిలో చేరారు. ఈ విషయం తెలుసుకుని నవతెలంగాణ విలేకరి సాయిదర్శిని హెూటల్ నిర్వాహకుడిని (కేరళ కు చెందిన దయానంద్) వాటర్ ఇలా ఉందేంటి అని అడగగా తమకేం సంబంధం లేదని చెప్పాడు. ఎప్పుడూ 5 కేసుల వాటర్ బాటిళ్లను రూ.600లకు కొనుగోలు చేస్తానని సమాధానం చెప్పాడు. వెంటనే డిస్ట్రిబ్యూటర్‌ను వివరణ కోరగా తమకేం తెలియదని అనడంతో సిద్దిపేటకు చెందిన డీలర్ సతీశ్‌కి ఫోన్ చేసి విషయం వివరించారు. తమకు ఎలాంటి సంబంధం లేదని సంగారెడ్డిలో ఈ కంపెనీ ఉందని, అంత రమణారెడ్డికే తెలుసని బదులిచ్చాడు. ఇక్కడే స్పష్టంగా అర్థమవుతోంది. తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న ఈ కంపెనీ వాటర్ బాటిళ్లు ఎన్ని చేతులు మారుతున్నాయో అని. ఈ విషయంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తే రమణారెడ్డి వెనక ఇంకా ఎంతమంది వ్యక్తులు ఉన్నారో బయట పడుతుంది.

ఆరోపణలు లేవనడం చర్చనీయాంశం

ఆక్వాఫిన కంపెనీ బాటిల్స్‌పై సిద్దిపేట జిల్లాలో ఇప్పటికి వరకు 30కిపైగా ఫిర్యాదులు ఉన్నాయి. ఈ విషయాన్ని నిర్వాహకులు లేవని చెబుతున్నారు. ప్రస్తుతం ఈ కంపెనీ వాటర్ బాటిల్స్‌పై జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా హెూటళ్లలో ఈ కంపెనీ వాటర్ బాటిళ్లను చెలామణి చేస్తున్న యజమానులపై ఫుడ్ ఇన్స్పెక్టర్, సంబంధిత అధికారులు రైడ్ చేసి చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. ఆ హెూటల్లో టాటా వాటర్ బాటిళ్లు ఉన్నా ఆక్వాఫిన వాటర్ బాటిల్స్ తక్కువ ధరకు డంప్ చేసుకుని విక్రయిస్తుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇదే హెూటల్‌పై గతంలో ఫుడ్‌పై ఆరోపణలు ఉన్నాయంటున్నారు సదరు వ్యక్తులు.

నిరంతర పర్యవేక్షణ చేయాలి



నాణ్యతా ప్రమాణాలు లేని వాటర్ బాటిల్స్ అమ్ముతూ ప్రజా ఆరోగ్యానికి ఆటంకం కలిగిస్తున్న సాయిదర్శిని హెూటల్‌పై చర్యలు తీసుకోవాలి. నాసిరకం వాటర్ బాటిళ్లను ఆక్వాఫిన సంస్థ మార్కెట్లోకి చెలామణి చేస్తుంటే అధికారులు పర్యవేక్షించడం లేదు. ఇలాంటి కంపెనీలను అధికారులు గుర్తించి వెంటనే సీజ్ చేసి, లైసెన్స్ రద్దు చేయాలి. అక్బురుపేట్ భూంపల్లి మండలంలోని సాయిదర్శిని హెూటల్‌పై గతంలో అనేక ఆరోపణలున్నాయి. ఫుడ్ ఇన్స్పెక్టర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి.

- జి.భాస్కర్, సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు



తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

సిద్దిపేట జిల్లాలో శనివారం సాయంత్రం కురిసిన అకాల వర్షం, వడగండ్లతో పంటలు దెబ్బతిన్నాయని, చేతికొచ్చిన పంట నేలపాలైందని, నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం ఎకరానికి రూ.40 వేల నష్టపరిహారం అందించాలని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షం, వడగండ్ల వలన వరి, పండ్ల తోటలు, కూరగాయల తోటలతో పాటు అన్ని రకాల పంటలు ధ్వంసమయ్యాయని, దీంతో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని అన్నారు. ఎకరానికి నలభై వేల రూపాయల కు పైగా పంట పెట్టుబడులు పెట్టి ఆశతో ఎదురుచూస్తున్న రైతులకు అకాల వర్షం తీరమైన వేదనను మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్న రైతన్న పంట నష్టపోవడంతో తీవ్ర దుఃఖాన్ని అనుభవిస్తున్నారన్నారు. ప్రభుత్వం రెవిన్యూ అధికారులు సర్వే నిర్వహించి తక్షణమే పంట నష్టపరిహారాన్ని అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. యాసంగి ధాన్యం కొనుగోలు చేయడానికి కేంద్రాలు తెరిచామని చెప్పిన ప్రభుత్వం,చేసిన వాగ్దానాలు మార్కెట్లో అమలు కావడం లేదని, మార్కెట్లలోకి తెచ్చిన ధాన్యం వారాలు గడిచినా కూడా కొనకపోవడంతో రైతులు మార్కెట్లోనే ఉండి కాపలా కాస్తున్నారని అన్నారు. అకాల వర్షం వల్ల మార్కెట్లకు తెచ్చిన ధాన్యం తడిసిపోయిందని, ఈ నష్టాన్ని మార్కెట్ కమిటీలే భరించాలని, వర్షాల వల్ల పంట నష్టం జరిగిందని, నష్టపోయిన పంటలకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతాంగం ఆందోళనలకు దిగక ముందే ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా కొనుగోలు ప్రారంభించాలని, నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్ల బండి శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

బొల్లారం బీఆర్ఎస్‌లో గ్రూపుల లొల్లి

- మున్సిపాలిటీలో రెండు గ్రూపులు
- నిధుల కేటాయింపులో వివాదాలు
- చైర్‌పర్సన్ వైఖరిని తప్పుపడుతున్న అసంతృప్తి కౌన్సిలర్లు
- ఎమ్మెల్యే దృష్టికి తెచ్చినా పట్టించుకోవట్లేదని ఆవేదన




నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

బొల్లారం బీఆర్ఎస్‌లో గ్రూపుల లొల్లి ముదిరిపాకాన పడింది. మున్సిపల్ ఎన్నికల వేళ రెండు గ్రూపులుగా చీలిన బీఆర్ఎస్ అప్పటి నుంచీ అదే తీరుగా సాగుతోంది. మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త బాల్‌రెడ్డి అనుకూల గ్రూపు.. చంద్రారెడ్డి అనుకూల గ్రూపులుగా చీలిపోయి పని చేస్తున్నారు. పార్టీ వ్యవహారాల్లోనే కాకుండా మున్సిపల్ వ్యవహారాల్లోనూ గ్రూపుల కొట్లాట కొనసాగుతోంది. మూడున్నరేళ్లుగా కొనసాగిన గ్రూపు వివాదం ఇటీవల మరింత పెరిగింది. చైర్‌పర్సన్ తన అనుకూల కౌన్సిలర్లకు నిధులు కేటాయిస్తూ వ్యతిరేక కౌన్సిలర్లకు నిధులివ్వడంలేదనే అభిప్రాయాన్ని చంద్రారెడ్డి అనుకూల కౌన్సిలర్లు చెబుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తెచ్చినా ఫలితం లేనందున తాము ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. బొల్లారం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పదవి విషయంలో రెండుగా చీలిన బీఆర్ఎస్ నాయకులు ఒక్కటయ్యే పరిస్థితి కనిపిస్తలేదు. బొల్లారం మున్సిపాలిటీలో చంద్రారెడ్డి, బాల్‌రెడ్డి ఇద్దరు బలమైనా నాయకులుగా ఉన్నారు. మున్సిపల్ ఎన్నికల వేళ చంద్రారెడ్డి గ్రూపుకు 13 బీ-ఫారాలు, బాల్‌రెడ్డి గ్రూపుకు 9 బీ-ఫారాలను అధిష్టానం ఇచ్చింది. చైర్‌పర్సన్‌గా చంద్రారెడ్డి భార్య పేరును అధిష్టానం ప్రకటించింది. ఫలితాల తర్వాత బాల్‌రెడ్డి తన అనుచర కౌన్సిలర్లతో పాటు బీజేపీకి చెందిన ముగ్గురు, కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు కౌన్సిలర్ల మద్దతు తీసుకుని తన భార్యను చైర్‌పర్సన్ చేశారు. మున్సిపాలిటీలో 22 వార్డులకు గాను చంద్రారెడ్డి అనుకూలంగా ఏడుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు, బాల్‌రెడ్డికి అనుకూలంగా 9 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లున్నారు. వీరితో పాటు బీజేపీ-3, కాంగ్రెస్-2 కౌన్సిలర్ల మద్దతు తీసుకున్న బాల్‌రెడ్డి కాంగ్రెస్ కౌన్సిలర్ అనిల్‌రెడ్డికి వైస్ చైర్మన్ పదవి ఇచ్చారు. అప్పటి నుంచి మున్సిపాలిటీ వ్యవహారాల్లో చైర్‌పర్సన్ అనుకూల వ్యతిరేక గ్రూపులుగా కొనసాగుతున్నారు. చంద్రారెడ్డి అనుకూల కౌన్సిలర్లు తమకు నిధులివ్వడంలేదని, ప్రాధాన్యత దక్కడంలేదంటూ విమర్శిస్తు వస్తున్నారు. ఇరు గ్రూపులు పార్టీకి ముఖ్యమేనని బావించిన బీఆర్ఎస్ అధిష్టానం చూసీ చూడనట్లుగా ఉంటూ వస్తుంది. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సైతం ఎవరినీ ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నారు.

మున్సిపాలిటీలో నిధుల పంచాయితీ

బొల్లారం మున్సిపాలిటీలో నిధుల కేటాయింపు పెద్ద పంచాయితీగా మారింది. కౌన్సిలర్లందరికీ సమాన ప్రాధాన్యత ఇవ్వడంలేదనే చర్చ ఉంది. చైర్‌పర్సన్ అనుకూల కౌన్సిలర్లకు ఎక్కువ నిధులు కేటయిస్తున్నారంటూ వ్యతిరేక కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో మున్సిపల్ అధికారులు కూడా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారంటూ పలువురు కౌన్సిలర్లు గతంలో గొడవపడ్డారు. అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లమైన మాకు కాకుండా బీజేపీ, కాంగ్రెస్ కౌన్సిలర్లకు నిధులెక్కువ ఇస్తున్నారంటూ విమర్శిస్తున్నారు. నిధులివ్వకపోవడం వల్ల తమ వార్డుల్లో అభివృద్ధి కుంటు పడుతుందని పేర్కొంటున్నారు. ఎస్‌డీఎఫ్ నిధుల్ని మున్సిపాలిటీల్లోని వార్డుల అభివృద్ధి కోసం కాకుండా ఫ్యాక్టరీలకు ఉపయోగపడేలా ఖర్చు చేస్తున్నారంటూ బీఆర్ఎస్‌కు చెందిన ఓ గ్రూపు కౌన్సిలర్లు విమర్శిస్తున్నారు. ఓట్లేసిన ప్రజల్ని కాదని కంపెనీల కోసం నిధులు ఖర్చు చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. నిధుల కేటాయింపు విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదంటున్నారు. పరిస్థితి మారకపోతే తామేదో ఒక నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందని, అవసరమైతే రాజీనామా కూడా చేస్తామంటూ హెచ్చరిస్తున్నారు. సోమవారం బొల్లారం మున్సిపల్ బడ్జెట్ సమావేశం జరగనుంది. ఇప్పటికే నిధుల కేటాయింపు కోసం వివాదం నడుస్తుండగా బడ్జెట్ కేటాయింపులు, ఆమోదం విషయంలో కూడా ఈ సమావేశంలో గొడవ జరిగే అవకాశం ఉందంటున్నారు.



పీఏసీఎస్ చైర్మెన్ మచ్చేందర్‌ను సన్మానించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-జహీరాబాద్



ఇప్పేపల్లి పీఏసీఎస్ చైర్మెన్‌గా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా ఎమ్మెల్యే మాణిక్‌రావును దాసరి మచ్చేందర్ ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాలకల్ మండల ఎంపీపీ అంజమ్మ, బీఆర్ఎస్ మొగుడంపల్లి మండలాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, జహీరాబాద్ మండల అధ్యక్షులు రాములు యాదవ్, కోహిర్ మండల అధ్యక్షులు నర్సింలు యాదవ్, జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మొహిఉద్దీన్, మొగుడంపల్లి మండల పార్టీ మాజీ అధ్యక్షులు నారాయణ యాదవ్, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు బంగారి సురేష్, సర్పంచ్‌లు రాజు, నర్సింహులు, విజయ్ కుమార్, నాయకులు ఇజ్రాయేల్ బాబీ, సత్యం ముదిరాజ్, తట్టు నారాయణ యాదవ్, పర్వేజ్, పర్వేజ్, ప్రభు, తీమోతి, రాంచందర్, అబ్రహాం, విల్సన్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ ఇన్సూరెన్స్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-జహీరాబాద్



కోహిర్ మండలంలోని సజ్జపుర్ గ్రామానికి చెందిన బాడంపెట్ దయాకర్ ఇటీవలే ప్రమాదవశాత్తు మృతి చెందాడు. కాగా అతనికి బీఆర్ఎస్ క్రియాశీలక సభ్యత్వం ఉండడంతో.. జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు వెంటనే స్పందించి ఎఫ్ఐఆర్ కాపీలు, పోస్టుమార్టం రిపోర్టులను పార్టీ ఇన్సూరెన్స్ విభాగానికి పంపించారు. దీంతో మృతునికి పార్టీ నుంచి రూ.2లక్షల ఇన్సూరెన్స్ చెక్కు మంజూరైంది.దీ చెక్కును క్యాంపు కార్యాలయంలో మృతుని నామిని కోటి రేటికకు ఆదివారం ఎమెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నర్సింలు యాదవ్, జహీరాబాద్ మండలాధ్యక్షులు ఎంజీ రాములు యాదవ్, బడంపెట్ ఆలయ చైర్మన్ రాజు స్వామీ, గ్రామ సర్పంచ్ నర్సింహులు, ఇజ్రాయేల్ బాబీ తదితరులు పాల్గొన్నారు.



వివాహ వేడుకలో పాల్గొన్న మొహమ్మద్ తన్వీర్

నవతెలంగాణ-జహీరాబాద్

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, జహీరాబాద్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బరూర్ దత్త్రాత్రి ముదిరాజ్ బావమరిది లక్ష్మన్ ముదిరాజ్ వివాహ మహోత్సవ వేడుకలో మైనార్టీ కమిషన్ సభ్యులు మొహమ్మద్ తన్వీర్ హాజరై నూతన వధూ వరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సందీప్, గోవర్ధన్‌రెడ్డి, ఎండీ.నవీద్,సమి, రామ్‌రెడ్డితదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని కానుకుంట గ్రామానికి చెందిన సుమారు 60 మంది దళిత యువకులు బీఆర్ఎస్ నుంచి పటాన్చెరువు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చు కున్నారు. ఈ సందర్భంగా పలువురు యువకులు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రతి పక్ష పాత్ర పోషిస్తూ.. ఐదేండ్ల నుంచి చేస్తున్న దేవాలయాలకు, వివాహాలకు, దానధర్మాలకు ఆకర్షితులై తావంతా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. తనను నమ్ముకుని వచ్చిన వారి కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు, ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, మాజీ మండలాధ్యక్షుడు మద్ది వీరారెడ్డి, ఎంపీటీసీ లు నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, సర్పంచ్ బేకు నీలమ్మ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అంజాద్, మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్, వెంకటేష్, మహిపాల్ రెడ్డి, శంకర్, సుధాకర్, ప్రేమ్ కుమార్, రమేష్, నాగరాజు, ఆశీర్వాదం, రాజు తదితరులు పాల్గొన్నారు.



బసవేశ్వర విగ్రహం వద్ద మెట్ల నిర్మాణాడికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలోని బసవేశ్వర విగ్రహం వద్ద మెట్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం చేస్తానని అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు హామీ ఇచ్చారు. ఆదివారం మహాత్మ బసవేశ్వర జయంతి సందర్భంగా జోగిపేట లింగాయత్ సమాజం ఆహ్వానం మేరకు విగ్రహం వద్దకు వెళ్లి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విగ్రహానికి పూలమాలలు వేసేందుకు మెట్లు లేకపోవడంతో నిచ్చెన సహాయంతో పూలమాలలు వేయాల్సి వస్తుందని, తక్షణమే విగ్రహం వద్ద మెట్లు నిర్మించేందుకు ఎంత ఖర్చయినా తాను భరిస్తానని వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. దీంతో లింగాయత్ సమాజం సభ్యులు చిట్టిబాబును అభినంది ంచారు. ఈ కార్యక్రమంలో జోగిపేట లింగాయత్ సమాజం సభ్యులు సత్యవ్రత్, రమేష్ అప్ప, రాజేందర్, అనిల్ రాజ్, భద్రప్ప, వీరేశం, రమేష్, రాజు, సాయి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మునిపల్లి

అర్హులైన వారందరూ సీఎంఆర్ఎఫ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మల్లికార్జున్‌పల్లి ఎంపీటీసీ ఉల్లగడ్డల శివకుమార్, మాజీ ఎంపీటీసీ హస్నాబాద్ వెంకట్రాములు అన్నారు. మండలంలోని బుసారెడ్డిపల్లి గ్రామానికి చెందిన దొడ్డ బాగయ్యకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.లక్ష చెక్కును అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆదేశాలతో ఆదివారం లబ్దిదారుడికి వారు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమన్నారు. ఈ కార్యక్రమంలో సాబ ప్రభు, పడమటి కుమార్, లాడే అడివయ్య, వెంకట్ రాములు, నేరెడిగుంట శంకర్, పట్లోళ్ల సంగమేశ్వర్, ఉప్పు మల్లికార్జున్, పడమటి సంతోష్, మల్లేశం, శంషోద్దీన్, సాంబ శివుడు, సంటయ్య స్వామి పాల్గొన్నారు.



టీజీసీజీటీఏ జిల్లా అధ్యక్షుడిగా అడవిరాజు ఎన్నిక

నవతెలంగాణ-జోగిపేట

తెలంగాణ కాలేజీయెట్ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ (టీజీసీజీటీఏ) సంబంధించి 2023-25గాను సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా జోగిపేట నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. అడవిరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా తారా డిగ్రీ కళాశాలలో టీజీసీజీటీఏకు సంబంధించిన ఎలక్షన్లలో ఆయన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని డిగ్రీ కళాశాలల్లో అధ్యాపకుల సమస్యలను సత్వర పరిష్కారం కోసం కృషి చేస్తానని, డిగ్రీ కళాశాలల బలోపేతానికి తనవంతు సహాయ సహకారాలను అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పూర్వ అధ్య క్షులు, జనరల్ సెక్రటరీలు, డాక్టర్.వెంకటేశం, అల్లంరెడ్డి, డాక్టర్, జలీల్, వివిధ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

బసవేశ్వరుని ఆశయాలు ఆదర్శనీయం

- సమసమాజ నిర్మాణానికి ఆయన కృషి ఎనలేనిది
- బసవేశ్వరుడి జయంతి వేడుకల్లో, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మెన్, జడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల కితాబు

































నవతెలంగాణ-సదాశివపేట

మహాత్మా బసవేశ్వరుని ఆశయాలు అందరికీ ఆదర్శనీయమని జడ్పీ చైర్ పర్సన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి అన్నారు. సమ సమాజ నిర్మాణానికి గురు బసవేశ్వరుడు చేసిన కృషి అమోఘమని ఎమ్మెల్యే మాణిక్‌రావు కొనియా డారు. సమాజంలో అంటరానితనం, వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన మహోన్నత వ్యక్తి అని, ఆయన సూచించిన విధా నం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పటాన్చెరు శాసనస భ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. ఆయన బాటలో ప్రతీ ఒక్కరు నడవాల్సిన అవసరం ఉన్నదని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. ఆదివారం మహాత్మా బసవేశ్వరుడి 890వ జయంతిని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటా లకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు.

సదాశివపేట పట్టణంలో స్థానిక వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో జరిగిన బసవేశ్వరుడి జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. స్థానిక బసవ చౌక్ వద్ద గల బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. అదేవిధంగా వీరశైవ ధర్మ కాషాయ పతాకాన్ని ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సభ్యులు చీల మల్లన్న,మాజి మున్సిపల్ వైస్ చైర్మెన్ ప్రస్తుత కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం,మహేష్ స్వామి, అమ్మిశెట్టి జయప్రకాష్, రచన స్వామి,ఉల్లిగడ్డ నాగనాథ్, మల్లికార్జున్, లింగాయత్ బంధువులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో జరిగిన బసవేశ్వరుడి ఉత్సవాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆత్మకూర్ నాగేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 12వ శతాబ్దంలో నాడు ఉన్న కుల వర్ణ వివక్షను రూపుమాపడానికి, కులాంతర వివాహాలను ప్రోత్సహించిన గొప్ప వ్యక్తి బసవేశ్వరుడు అని కొనియాడారు. సంగారెడ్డి జిలాల్లో కెనాల్‌కి బసవేశ్వర పేరు పెట్టినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కి,ఆర్థికమంత్రి హరీశ్‌రావుకి ధన్యవాదాలు తెలిపారు.

సంగారెడ్డి : సంగారెడ్డి బైపాస్ రోడ్డులో గల బసవేశ్వరుని విగ్రహానికి జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ, చేనేత అభివృద్ధి సంస్థ చైర్మెన్ చింతా ప్రభాకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్పర్సన్ మాట్లాడుతూ.. సంఘసంస్కర్త, సామాజిక తత్వవేత్త అయిన బసవేశ్వరుడు ఆనాటి సమాజంలో కుల, వర్ణ, లింగ వివక్షతను వ్యతిరేకించి, అందరూ సమానమేనని చాటి చెప్పాడని కొనియాడారు. 12వ శతాబ్దంలోనే మహిళ లకు ప్రత్యేక స్థానం కల్పించిన మహోన్నత వ్యక్తని అన్నారు. రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మెన్ చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. బసవేశ్వరుని ఆలోచన విధానాలను ప్రతీ ఒక్కరు అలవర్చుకొని ముందుకు సాగాలన్నారు. కష్టపడి పనిచేసిన వాడే మహనీయుడని చెప్పిన గొప్ప వ్యక్తి బసవే శ్వరుడని, వారి జీవితం, సందేశాల స్ఫూర్తితో ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని ఉద్బోధిం చారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనకబ డిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బస వేశ్వరుని జయంతి కార్యక్ర మంలో ఆర్డీవో నగేష్, జిల్లా అధికారులు, కుల సంఘాల నాయకులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి బసవేశ్వరుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లా డుతూ.. ఏప్రిల్ మాసం మొత్తం మహనీయుల జయం తులను అధికారికంగా జరుపు కుంటున్నామన్నారు. ఆనాటి పరిస్థితులలో బసవేశ్వరుడు సమ సమాజ స్థాపన కోసం పాటు పడ్డాడని, ఎన్నో సంస్కరణలకు నాంది పలికి, సంస్కరించిన ప్రముఖులలో బసవేశ్వరుడు ఒక్కరన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, బి.సి. సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. మున్సిపల్ ఆర్ ఐ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ బసవేశ్వరుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. విఠల్, నాగరాజ్ మహేష్ రెడ్డి, శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డు వద్దగల బసవేశ్వర విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ.. బసవేశ్వరుడు చూపిన సామాజిక సంస్కరణలు నేటికీ ఎంతోమంది సామజిక ఉద్యమాలకు ప్రేరణగా నిలిచాయన్నారు. ఆ ఫోరం ఉపాధ్యక్షుడు సజ్జద్ ఖాన్ ప్రధాన కార్యదర్శి అమిది పురం మహేష్ కుమార్ సహా కార్యదర్శులు శ్రీకాంత్ ,పాండు రంగం, కార్యవర్గ సభ్యులు సాయి వరాల, నరేష్ కుమార్, రాము పాల్గొన్నారు.

జహీరాబాద్ : జహీరాబాద్ పట్టణంలోని బసవేశ్వర వీధిలో లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వివిధ కార్యక్రమాల్లో ప్రతిభ కనపరిచిన వారికి బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలో లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించారు .స్వయంగా వాహనాన్ని నడుపుతూ గురు బసవేశ్వర మహారాజ్ కి జై అంటూ నినాదాలు చేశారు. గురు బసవేశ్వరుడి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. తమ ప్రభుత్వం లింగాయతుల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నదన్నారు. వాటిని వినియోగించుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. దత్తగిరి కాలనీలో బస్వ దల్ సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 890వ బసవ జయంతి వేడుకల్లో ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివ కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్, లింగాయత్ సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు రాజు షెట్కార్, సుభాష్, శ్రీనివాస్ గౌడ్, మొహమ్మద్ యూనిస్, ప్రభు పటేల్ మంజుల కౌలాస్, అశోక్ ,బసవరాజ్ , బసవ సమాజ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం : రామచంద్రపురం డివిజన్ పరిధిలోని బీరంగూడ చౌరస్తాలో గల అశ్వరుడా బసవేశ్వరుడి విగ్రహానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 12వ శతాబ్దంలోనే కులం, మతం, వర్ణ వివక్షత లేని సమాజం కోసం అనుభవ మంటపాన్ని ఏర్పాటు చేసి, అన్ని మతాలు ఒక్కటేనని, మనుషులందరూ సమానమేనని చాటిచెప్పిన గొప్ప అభ్యుదయ వాది బసవేశ్వరుడు అని కొనియాడారు. భవిష్యత్ తరాలకు ఆయన స్ఫూర్తిని అందించాలన్న లక్ష్యంతో.. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర రాజధాని హైదరా బాదులోని ట్యాంకు బండ్ పైన బసవేశ్వరుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, అదే స్ఫూర్తితో బీరంగూడలో 12 అడుగుల అశ్వరుడా బసవేశ్వరుడి విగ్రహాన్ని వారం రోజుల క్రితం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాయమే కైలాస మని చాటి శ్రమ జీవులకు అత్యంత గౌరవం తీసుకువచ్చా రన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, కౌన్సిలర్ నవనీత జగదీశ్వర్, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, వీరశైవ లింగాయత్ సమాజం ప్రతినిధులు పాల్గొన్నారు. అంతకు ముందు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ బీరంగుడా కమాన్ వద్ద ఉన్న బసవేశ్వరుడి విగ్రహా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

పటాన్‌చెరు : పట్టణంలో జరిగిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అంటరానితనం, వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన మహోన్నత వ్యక్తి మహాత్మా బసవేశ్వరుడు అని కొనియాడారు. భవిష్యత్ తరాలకు ఆయన స్ఫూర్తిని అందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ట్యాంకు బండ్ పైన బసవేశ్వరుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయకుమార్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, తెల్లా పూర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రాములగౌడ్, బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, బసవేశ్వర్, నాయకులు, వీరశైవ లింగాయత్ సమాజం ప్రతినిధులు పాల్గొన్నారు.

మండలంలోని చిట్కుల్ గ్రామ పరిధిలో గల బసవేశ్వరుడి చిత్ర పటానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహిత్యంతో కుల మతాలను ఏకం చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఆయన్ని నేటి నాయకులు, యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మురళీ, వెంకటేశ్, రాజ్ కుమార్, మాజీ పిఎసిఎస్ చైర్మెన్ నారాయణ రెడ్డి, మాజీ నీటిసంఘం చైర్మెన్ సిహెచ్ వెంకటేష్,బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ప్రశాంత్, చంద్రప్ప, శివ, పాండు, శ్రీను, వెంకటేశ్, శివ,వీరశైవ లింగాయత్ నాయకులు ఎస్ ఎం ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : జోగిపేటలోని బసవేశ్వరుడి విగ్రహానికి అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమ సమాజ స్థాపన కోసం, సాంఘిక సంస్కరణల కోసం ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. అంబేద్కర్, పూలేలు సమానత్వం కోసం పోరాడారన్నారు. అనంతరం ఆయనను లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షులు పట్లోళ్ల మహేశ్వర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ లు మన్నాన్పల్లి మల్లికార్జున్, డిబి. నాగభూషణం, మాజీ ఎంపీపీ రామా గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షులు సార శ్రీధర్, మాజీ అధ్యక్షులు చాపల వెంకటేశం, మాజీ కౌన్సిలర్ తుపాకుల సునీల్, బీఆర్ఎస్ నాయకులు బీర్లా శంకర్, కన్నా అనిల్ రాజ్, నాగరాజు, లింగాయత్ సమాజం నాయకులు సత్య వ్రత్, రమేష్ అప్ప, రవి, రాజేందర్, రాజు, రమేష్, వీరేశం, భద్రప్ప, శివ, సాయి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : మండలంలోని బొంతపల్లిలో గ్రామంలో గల బసవేశ్వరుడి విగ్రహానికి ఎమ్మెల్యే గూడెం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అంతకుముందు గ్రామ యువకులు, బీఆర్ ఎస్ నాయకులు చేపట్టిన ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హైందవ మత సంస్కర్త, అభ్యుదయ వాది కుల వ్యవస్థను వర్ణ భేదాలను వ్యతిరేకించిన మహాత్ముడు బసవేశ్వర మహారాజ్ అని కొని యాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కుమార్ గౌడ్, ఉప సర్పంచ్ అలేటి సంజీవరెడ్డి ఎంపీటీసీ సురభి నాగేందర్ గౌడ్, నాయకులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, లింగాయత్ వంశీ కులు మాజీ ఎంపిటిసి గట్టటి భద్రప్ప, రమేష్ అప్ప, గణేష్ అప్ప, సద్ది విజయ భాస్కర్ రెడ్డి, వినోద్ గౌడ్, నక్క వెంకటేష్ గౌడ్, మహమ్మద్ ఎజాస్ పాష, చక్రపాణి, గోపాల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహమ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు.

అమీన్‌పూర్ : బీరంగూడలో గల బసవేశ్వరుడి కాంస్య విగ్రహానికి అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 12వ శతాబ్దంలో సమాజంలో కులమతాలకు వ్యతిరేకంగా అనుభవ మంటపాన్ని ఏర్పాటు చేసి, అందరూ సమానమేనని చాటి చెప్పిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

మనూర్ : నాగలిగిద్ద, మనూర్ మండలాల పరిధిలోని గ్రామాల్లో బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఆయన విగ్రహాలకు పూలమాల వేసి పూజలు నిర్వహించారు. ఆయన జీవిత చరిత్రను ఆధారంగా చేసుకుని ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వించారు.

న్యాల్‌కల్ : బసవేశ్వర జయంతి వేడుకల సందర్భంగా గంగ్వార్ చౌరస్తా నుంచి లింగాయత్ సమాజ్ యువకులు న్యాల్‌కల్ వరకు బైక్ ర్యాలీగా తరలి వెళ్లారు. చీకుర్తిలో బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. న్యాల్‌కల్ మండలంలో పెద్ద సంఖ్యలో వీరశైవ లింగాయత్ సమాజ్ పెద్దలు, యువకులు అభిమానులు ర్యాలీగా వెళ్లి.. మండల తహసిల్దార్ కార్యాలయంలో బసవేశ్వర చిత్రపటానికి పూలమాలు వేశారు. ఈ కార్యక్రమాల్లో తహసిల్దార్ ఆంటోనీ, లింగయత్ సమాజ్ పెద్దలు శివరాజ్, సిద్ధి లింగయ్య స్వామి, బసవరాజ్, బీఆర్ఎస్ నాయకులు హద్నూర్ రాజ్‌కుమార్, భూమారెడ్డి, మల్లికార్జున్, నాగిశెట్టి, తాసి ల్దార్ కార్యాలయ సిబ్బంది నరసింహ, అంజన్న పాల్గొన్నారు.

మునిపల్లి : మండలంలోని ఆయా గ్రామాల్లో బసవేశ్వర జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా మండలంలోని మేళాసంఘం గ్రామంలో జరిగిన బసవ జయంతి వేడుకలో బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాలలు వేసి, ఆయన ఖ్యాతిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంగమేశ్వర్ వార్డు సభ్యులు నాగిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

కోహిర్ : మండల పరిధిలోని బిలంపూర్ గ్రామంలో బసవేశ్వరుడి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం.నర్సింలు, ఉప సర్పంచ్ శైలజ నర్సింలు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కే.నర్సింలు, గ్రామ పెద్దలు వీరారెడ్డి, గణేశం, దేవేందర్, నాగిశెట్టి శివకుమార్, మారుతి మహిపాల్ రెడ్డి, నాగభూషణం, నర్సింలు, ఆలయ కమిటీ రాజన్న స్వామి, టెంపుల్ చైర్మన్ రాజు స్వామి, రాజు, శంకరప్ప, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

నవతెలంగాణ-మునిపల్లి







తమ సమస్యలను పరిష్కరించాలని గత కొన్ని రోజులుగా ఐకేపీ వీవోఏలు నిరవధిక దీక్ష చేపట్టిన విషయం విదితమే. ఆదివారానికి వారి సమ్మె ఏడోరోజుకు చేరకున్నది. కాగా వారి సమ్మెకు ఇప్పటికే పలు పార్టీల, ప్రజా సంఘాల, యూనియన్‌ల నాయకులు మద్దతు తెలిపి సమ్మెలో పాల్గొన్నారు. వీవోఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలని.. లేనియెడలఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు

సెర్ప్ ఉద్యోగులుగా ప్రకటించేత వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని వీవోఏల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్ అన్నారు. వీవోఏలను సెర్ప్ ఉద్యోగాలుగా పరిగణించాలని డిమాండ్ చేస్తూ మునిపల్లి మండలం కేంద్రంలో చేస్తున్న ధర్నాను ఆయన ఆదివారం సందర్శిం చారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సాయిలు, మండల నాయకులు మొగులయ్య, రాము, వినోద, బాబు, లింగమయ్య, దినకర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ : మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న సమ్మెలో కేవీపీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి.అశోక్ సమ్మెలో పాల్గొని మద్దతు ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వీవోఏలా న్యాయమైన డిమాండ్లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయాలన్నారు. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు.. రూ.26వేల కనీస వేతనాన్ని ఇవ్వాలన్నారు. వీవోఏల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని.. లేనియెడల కేవీపీఎస్ సంఘంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ బాబురావు, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాంచందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నర్సింలు, ఐకెపి వివోఏలు మండల అధ్యక్షులు సంజీవులు, సహాయ కార్యదర్శి ప్రవీణ్, మధుకర్,లక్ష్మి, సంగీత ఉన్నారు.

జోగిపేట : స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఏడోరోజున వీవోఏలు నిరసన సమ్మెలో కూర్చున్నారు. ఈ సమ్మెకు అలవాయిపేట మాజీ సర్పంచ్ రవిశంకర్ మద్దతు ప్రకటించి సమ్మెలో కూర్చున్నారు.. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీఓఏల మండల అధ్యక్షులు మల్లయ్య, వీఓఏలు విజయ, సునిత, స్వప్న, లక్ష్మి, సువర్ణ సుప్రియ, చంద్రిక, అనిత రేణుక, మానస, గోపాల్, అశోక్, భాగయ్య, ఆంజనేయులు, వాసవి తదితరులు పాల్గొన్నారు.



నీలం మధుకు సన్మానం

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని మంగంపేట ఎస్ఎంఆర్ యువసేన ప్రతినిధులు ఆదివారం బీఆర్ఎస్ నేత, చిట్కుల్ గ్రామ పంచాయతీ సర్పంచ్ నీలం మధును ఘనంగా సన్మానించారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోనే కాకుండా అన్ని ప్రాంతాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయంగా చర్చించుకున్నారు. వారితో సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ఇతర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మంగంపేట ఎస్ఎమ్ఆర్ యువసేన ప్రతినిధి బృందం మన్నె రఘు, సత్యనారాయణ, గణేష్, వినోద్, రూపేరావు శ్రీనివాస్‌లతో పాటుగా పలువురు సభ్యులు పాల్గొన్నారు.



ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులను సన్మానించిన మైనార్టీ జర్నలిస్టులు

నవ తెలంగాణ-మెదక్ టౌన్



పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్ మిలాద్ సందర్భంగా ఆదివారం మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌లతో పాటు గౌరవ అధ్యక్షుడు కామటి కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహ చారీలను మైనార్టీ జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. జర్నలిస్టు సఫ్దార్ తన ఇంట్లో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కయ్యుం, ఫారుక్, రియాజ్, ఫసి, నవీన్, సురేందర్ రెడ్డి, లక్ష్మన్, సందీప్, నవీన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

బాధితుడిని పరామర్శించిన జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణానికి చెందిన కిరాణా దుకాణం వ్యాపారి జూలూరి గిరి గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని గిరి నివాసానికి వచ్చి గిరిని ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు . గిరికి అవసరమైన వైద్య సేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నర్సాపూర్ ఆర్యవైశ్య సంఘం నాయకులు జ్ఞానేశ్వర్, సంతోష్, తదితరులు ఉన్నారు.



ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



నవ తెలంగాణ-నర్సాపూర్

అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని బస్టాండు ఎదుట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్ గుప్తా, నాయకులు వెంకటేష్ గుప్తా, నోముల శ్రీనివాస్, నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-నిజాంపేట

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివారం నిజాంపేట మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు రమావత్ వినోద్ మాట్లాడుతూ మునుగోడు ఎలక్షన్‌లలో బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి పాతిక కోట్లు తీసుకున్నట్టు ఆరోపిస్తున్న ఈటెల రాజేందర్ వ్యాఖ్యలకు ఆధారాలు చూపాలని సవాలు విసురుతూ రేవంత్ రెడ్డి భాగ్యలక్ష్మి టెంపుల్‌లో తడి బట్టలతో ప్రమాణం చేసి ఆయన నిజాయితీని నిలబెట్టుకుంటే ఆయనపై ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. బీజేపీలో ఈటెల రాజేందర్ కు ప్రాముఖ్యత లేకపోవడంతో రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. దీనిని యూత్ కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తక్షణమే బహిరంగంగా రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు సులేమాన్, కర్ణాకర్ రెడ్డి, జాల రవి, రమేష్, పురుషోత్తం, ప్రకాష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

జాతర ఉత్సవాల్లో ఊరడమ్మ వద్ద గావు రంగం

నవతెలంగాణ-వెల్దుర్తి



వెల్దుర్తి పట్టణ శివారులో దేవ తల చెరువు వద్ద గోనెల్లో వెలిసిన గోనె మైసమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మొదటగా ఊరడమ్మ అమ్మవారి వద్ద ఉదయం నాలుగు గంటల నుంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. వెల్దుర్తి సెరిలా ఎలకపల్లి గ్రామాలను కలుపుతూ ఊరిపొద్దు పోతురాజుల విన్యాసాలతో డప్పు చప్పుడ్లతో వైభవోపేతంగా వినూతన నాట్య ప్రదర్శన చేస్తూ చుట్టూ తిరిగి ఊరడమ్మ వద్దకు చేరుకున్నారు. అనంతరం మంజుల రంగమెక్కి భవిష్యవాణి వినిపించారు. అనంతరం అమ్మవా రికి ఒడిబియాలు పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించారు.

ఆర్ఎంపీ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కోహెడ



మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వడ్డెపల్లి వెంకటేశం ఇటీవల మృతి చెందగా మృతుడి కుటుంబ సభ్యులను ఆర్ఎంపీ, పీఎంపీ మండల సంఘం ఆధ్వర్యంలో పరామర్శించారు. మృతుడి కుటుంబ సభ్యులకు రూ. 30 వేల ఆర్థికసాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోహెడ మండల కేంద్రంలో గత 28 సంవత్సరాలుగా వైద్య సేవలందించి మంచి పేరు సంపాదించుకున్నారన్నారు. వెంకటేశం కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇడబోయిన రాంచంద్రం, పరంధాములు, శ్రీకాంతాచారి, బి.రాములు, బి.జగన్‌యాదవ్, వి.సదానందం, వి.చంద్రమౌళి, పి.ఓంకార్, రాజేంద్రారెడ్డి, సారయ్య, మృతుడి భార్య సుగుణ, కుమారుడు డాక్టర్ నవీన్, కూతురు డాక్టర్ స్వేత, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం కొంటాం

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్ రూరల్

అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటామని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. ఈ సీజన్లో చెడగొట్టు వర్షాలు వస్తాయని రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు తడిసిన వరి ధాన్యాన్ని కొంటామన్నారు. ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందరాదని రైతులకు సూచించారు. ఆదివారం మెదక్ మండలం పాతూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం మద్దతు ధర ఇస్తూ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందన్నారు. మద్దతు ధర ఏ-గ్రేడ్ రూ.2,060, బి -గ్రేడ్ రూ.2,040 ఇస్తుందన్నారు. అకాల వర్షానికి వరి ధాన్యం తడిసిపోగా ధాన్యాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. రైతులు అధైర్య పడొద్దని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మెదక్ ఆత్మ కమిటీ చైర్మన్ అంజాగౌడ్, మెదక్ పిఏసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కిష్టయ్య, గ్రామ సర్పంచ్ మైలి లింగవ్వ హవేలిగనాపూర్ మండలం పార్టీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు, నాయకులు బాలయ్య, సత్య వర్ధన్ రావు, యాదగిరి,గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తత్వవేత్త మహాత్మా బసవేశ్వరుడు

జిల్లా అదనపు కలెక్టర్ రమేష్

నవతెలంగాణ-మెదక్ రూరల్



సంఘ సంస్కర్త, సామాజిక తత్వవేత్త మహాత్మా బసవేశ్వరుడికి తెలంగాణ ప్రభుత్వం గౌరవించి అధికారికంగా జయంతి వేడుకలను నిర్వహిస్తున్నదని అదనపు కలెక్టర్ రమేష్ అన్నారు. అక్షయ తృతీయ సందర్భంగా ఆదివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హలాల్‌లో బీసీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బసవేశ్వర 890వ జయంతి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్ అధికారులు, లింగాయత్ నాయకులతో కలిసి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతిని వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆ నాడే సమాజంలో కుల, వర్ణ, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించి, అందరు సమానమేనని పోరాడిన అభ్యుదయ వాదని కొనియాడారు. ఆయన బోధించిన సంప్రదాయమే నేడు లింగాయత్ ధర్మంగా మారిందన్నారు. 12వ శతాబ్దంలోనే మహిళలకు ప్రత్యేక స్థానం కల్పించిన గొప్ప వ్యక్తని కొనియాడారు. కష్టించి పనిచేసినవాడే మహనీయుడని, సమాజంలో తప్పులు చేయవద్దని హితబోధ చేశారన్నారు. ప్రతి ఒక్కరు యోగ, ధ్యానం ద్వారా మనస్సును నిశ్చలంగా ఉంచుకోవచ్చని, ఆరోగ్యవంతులుగా ధృడంగా ఉంటారన్నారు. బసవేశ్వరుని జీవితం, సందేశాలను స్ఫూర్తిగా తీసుకొని, ఆయన ఆశయాలకనుగుణంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి నాగరాజ్, బీసీ అదనపు సంక్షేమ అధికారి నాగరాజ్ గౌడ్, లింగాయత్ సమాజం జిల్లా ప్రెసిడెంట్ మల్లప్ప, వైస్ ప్రెసిడెంట్ సంగమేశ్వర్, పీడీ ఆనందం, పట్టణ ప్రెసిడెంట్ శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ రవి, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

28న మెదక్‌లో పూలే, అంబేద్కర్ జన జాతర

కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బైల్పాటి గణేష్ , సంఘమేశ్వర్

నవతెలంగాణ-నర్సాపూర్



మెదక్ పట్టణంలోని ద్వారక గార్డెన్స్‌లో ఈ నెల 28న నిర్వహించే పూలే, అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మెదక్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు. బైల్పాటి గణేష్ టెంకటి సంగమేశ్వరులు అన్నారు. ఆదివారం వారు నర్సాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మనువాదాన్ని ప్రతిఘటించేందుకు, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలన్నారు. ఆత్మగౌరవం, సమానత్వం, కులనిర్మూలన లక్ష్యాలతో కేవీపీఎస్ ఏర్పడి దళితుల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం, ఎస్సీ ఎస్టీ కమిషన్, పున్నయ్య కమిషన్ సిఫార్సులను దళితవాడలకు రెండు ఎకరాల స్మశాన స్థలం జీవో ఉచిత విద్యుత్ వంటి అనేక విజయాలు సాధించిందన్నారు. భారత రాజ్యాంగం పరిరక్షణ, ప్రభుత్వ సంస్థలను కాపాడుకోవడం, ప్రజాస్వామ్యాన్ని, లౌకిక తత్వాన్ని, సామాజిక న్యాయాన్ని కాపాడుకునేందుకు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత, గిరిజనులపై దాడులు దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని విమర్శించారు. ఈ నేపథ్యంలో పూలే, అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రజలను చైతన్యవంతం చేసేందుకు కేవీపీఎస్ కృషి చేస్తుందని తెలిపారు. ఏప్రిల్ మాసమంతా మహనీయుల మాసంగా జరుపుతున్నామన్నారు. అంబేద్కర్, పూలే జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 28న మెదక్ పట్టణంలో కళాకారులు కవులు రచయితలతో సాంస్కృతిక ఉత్సవాలు అంబేద్కర్, పూలే జన జాతర నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సామాజిక అంశాలపై దాడులు నిర్వహిస్తూ మతోన్మాదని పెట్రేపుతుందన్నారు. జిల్లాలో సామాజిక అంశాలపై జరుగుతున్న దాడులను ప్రశ్నిస్తూ మహనీయుల జయంతి మాసంలో జన జాతర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు

రేవంత్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలి

టీపీసీసీ సభ్యులు మామిళ్ళ ఆంజనేయులు ముదిరాజ్

నవతెలంగాణ-మెదక్ టౌన్ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిపై ఈటెల రాజేందర్ అబద్ధపు అసత్యపు ఆరోపణలు చేసి ముదిరాజ్ జాతికే కళంకితం తెచ్చాడని టీపీసీసీ సభ్యులు మామిళ్ళ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. నిజాయితీకి పౌరుషానికి మారుపేరైన ముదిరాజ్ జాతికి, రేవంత్ రెడ్డికి బహిరంగంగా ఈటల రాజేందర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సుమారు 20 సంవత్సరాల పాటు కేసీఆర్‌తో కేటీఆర్‌తో కలిసి ఉన్న ఈటెల రాజేందర్ అంతర్గత ఒప్పందాలు ఉండి ఉండవచ్చన్నారు. అవినీతిపైన నిలదీసినందుకే కేసీఆర్ తట్టుకోలేకనే రేవంత్ రెడ్డిని జైలుకు పంపిన సంగతి ఈటెల రాజేందర్‌కు గుర్తు చేస్తున్నామన్నారు. ఆస్తులు సంపాదించుకొని మీ ఆస్తుల పంపకాల్లో విభేదాలు వచ్చి పార్టీని వదిలిన నీవు నిజాయితీగా తెలంగాణ ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎంతటి వారికైనా కాంగ్రెస్ కార్యకర్తలు సరైన గుణపాఠం చెబుతామన్నారు. దమ్ముంటే ఈటెల రాజేందర్ భాగ్యలక్ష్మి టెంపుల్‌కు వచ్చి ప్రమాణం చేసి నిజాయితీని ఒప్పుకోవాలన్నారు. ఈ అసత్యపు ఆరోపణతో మీ జీవితకాలం అంత అబద్ధపు ఆరోపణల వ్యక్తిగా చరిత్రలో నిలిచి పోతావని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడూరు ఆంజనేయులు గౌడ్, మెదక్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సారా శ్యాంసుందర్, స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు రాజలింగం, అవారి శేఖర్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు ప్రేమ్ సింగ్ రాథోడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, జిల్లా మైనార్టీ నాయకులు సూఫీ కాద్రి, పట్టణ మైనార్టీ అధ్యక్షులు లంబు హైమద్, నియోజకవర్గ నాయకులు ఇస్మాయిల్ హవేలీ ఘనపూర్ మండల్ పార్టీ అధ్యక్షుడు లక్కర్ శ్రీనివాస్, ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు గడ్డం ప్రభాకర్, బీసీ సెల్ అధ్యక్షులు భూపతి యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



బసవేశ్వరుని బోధనలు స్ఫూర్తిదాయకం



ఆత్మ కమిటీ డైరెక్టర్ తుక్కాపూర్ ఆంజనేయులు

నవతెలంగాణ-కొల్చారం

బసవేశ్వరుని బోధనలు స్ఫూర్తిదాయకమని కౌడిపల్లి డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ తుక్కాపూర్ ఆంజనేయులు అన్నారు. ఆదివారం కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో బసవేశ్వరుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. కులవ్యవస్థ నిర్మూలనకు బసవేశ్వరుడు చేసిన కృషి సమాజం మరువలేనిదని గుర్తు చేశారు. అలాగే లింగవివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది బసవేశ్వరుడని కొనియాడారు. అదేవిధంగా లింగాయత్ ధర్మం స్థాపించి చిరుప్రాయంలోనే శివపురాణం గాథలను అవగతం చేసుకున్న మహనీయుడన్నారు. అంతకుముందు బసవేశ్వర స్వామి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో లింగాయత్‌లు సిద్దప్ప, షరణ్, శివుడు, విశ్వపతి, పాల్గొన్నారు.

నవతెలంగాణ-రేగోడు

మండల కేంద్రమైన రేగోడుతో పాటు ఆయా గ్రామాలలో ఆదివారం వీరశైవ లింగాయత్‌లు గ్రామాలలోని బసవేశ్వర విగ్రహాలకు పూలమాలవేసి పూజలు నిర్వహించి ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ ఆల్ ఇండియా కమిటీ సభ్యులు బిజిలిపురం చిన్న వీరప్ప, ఉప తహసీల్దార్ ఆదర్శ్ కుమార్, ఎఇ శ్రీకాంత్, చంద్రమోహన్, రాచోటి సుభాష్, బిజిలిపురం పెద్ద వీరప్ప, బిజిలిపురం సిద్దప్ప, తూర్పు మానేయ్య, గుంత సీను, నాగరాజు. మల్లికార్జున్, దశరథం, తూర్పు సంతోష్, కోట సంగప్ప, పెద్దిరప్ప సంగప్ప, దుద్యాల హనుమంతు, నాగప్పగారి వీరప్ప, నాగప్పగారి ఆడివప్ప, తదితరులు పాల్గొన్నారు..

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని లచ్చిరెడ్డి గూడ గ్రామంలో పలు బాధిత కుటుంబాలను ఆదివారం శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా పరామర్శించి తన వంతు సహాయంగా బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. లచ్చి రెడ్డి గూడెం గ్రామానికి చెందిన కిష్టారెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నదున అతడిని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం, నెలకు సరిపడు నిత్యావసర సరుకులు అందజేశారు. అదే గ్రామానికి చెందిన మాలోత్ తుకారం విద్యుత్ షాక్ తగిలి అనారోగ్యంతో బాధపడుతున్నందున అతడిని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులు అందజేశారు. అదే గ్రామానికి చెందిన కురుమ శివయ్య అనారోగ్యంతో బాధపడుతున్నందున అతనిని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం. నిత్యావసర సరుకులు అందజేశారు. ప్రతిరోజు ఏదో ఒక గ్రామంలో ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ఆపద్బాంధవుడిగా పేరు తెచ్చుకుంటున్నాడు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ రామ్ రెడ్డి, ఉప సర్పంచ్ పోరం మండల అధ్యక్షులు నవీన్, టిఆర్ఎస్ మండల యువత అధ్యక్షులు పవన్ గుప్తా, వార్డు సభ్యులు రాములు, కుమార్, గ్రామస్తులు ఆంజనేయులు, రాజు, మైపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



కాంగ్రెస్ పాలనలో ఒక్క గుడిసె కూడా ఉండదు

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-చేగుంట



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి గ్రామంలో ఒక్క గుడిసె కూడా ఉండకుండా చూస్తామని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చేగుంట మండలం పెద్ద శివునూరు తండా, గోపాలపురం, కసాన్ పల్లి, పెద్దతండ, చిన్న తండాలలో 54వ ఆత్మగౌరవ యాత్రలో భాగంగా ఆదివారం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అప్పుడు ఇందిరమ్మ ఇల్లు ఎలా ఇచ్చామో, ఇప్పుడు ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు ఇస్తామన్నారు. రూ.2 లక్షలు రైతులకు రుణమాఫీ, వంట గ్యాస్ రూ.500 ఇస్తామన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు రెండు రెండేనని, వారి జిమ్మిక్కులు ఇకముందు సాగవనీ, 9 సంవత్సరాల పాలనలో ఒరగబెట్టిందేమీ లేదని, ఇకముందు గెలిస్తే ప్రజల కట్టు బట్టలు కూడా ఊడదీసే ప్రభుత్వాలని, ప్రజలందరూ కలిసికట్టుగా ఆలోచించి ఇందిరమ్మ రాజ్యం రావాలని, చేతి గుర్తుకు ఓటేసి తమను గెలిపించాలని కోరారు. తన తండ్రి ముత్యంరెడ్డి బాటలోనే కొనసాగి దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ముత్యం రెడ్డి ఏం అభివృద్ధి చేశారో, అదే రకంగా చేగుంట మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతి సోమవారం ప్రజాదర్బార్ పెట్టి, ప్రతి గ్రామంలో అభివృద్ధి జరిగేలా నిరంతరం శ్రమిస్తానని, మీరందరూ ఆశీర్వదించి చేతి గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు సురేందర్, బాలు , నాగరాజు, మండల నాయకులు వడ్ల నవీన్, స్టాలిన్ నర్సింలు, కాశ పోయిన శ్రీనివాస్, కొండి శ్రీనివాస్, ఆంజనేయులు, కరాచీ, ఫకీర్ నాయక్, మోహన్ నాయక్, సోమ వెంకటేష్, రాజు, శ్రీనివాస్, కిషన్ నాయక్, విజయపాల్ రెడ్డి పాల్గొన్నారు.





ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



స్పందన

నవతెలంగాణ-బెజ్జంకి : ఈ నెల 23న నవతెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన 'కేంద్రాల్లో ధాన్యం.. కొనుగోళ్లు శూన్యం' కథనానికి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్పందించారు. మండల కేంద్రంలోని ఏఎంసీ, చీలాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అంతకుముందు తొలిపొద్దు కార్యక్రమంలో గుండారం,చీలాపూర్, చీలాపూర్ పల్లి, పోతారం, బెజ్జంకి, దాచారం, తోటపెల్లి, దేవక్కపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే రసమయి లబ్దిదారులకు సుమారు రూ.20 లక్షల కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఎంపీపీ నిర్మల,జెడ్పీటీసీ కనగండ్ల కవిత,ఏఎంసీ పాలకవర్గం కమిటి సభ్యులు,ఏపీఎం నర్సయ్య,బీఆర్ఎస్ అనుబంధ కమిటీల నాయకులు,రైతులు పాల్గొన్నారు.

ఆగని భూ అక్రమ దందా!

- అసైన్డ్ భూముల్ని పట్టాగా మార్పిడి చేస్తున్న వైనం
- అధికారులు వాటదారులేనా?

నవ తెలంగాణ-దుబ్బాక

అక్బర్‌పేట భూంపల్లి మండలంలో భూ అక్రమ దందా జోరుగా సాగుతోంది. అసైన్డ్ భూములు కబ్జాకు గురవుతున్నాయి. చిన్న, సన్నకారు రైతుల్ని కొంతమంది దళారులు నయానో భయానో బుజ్జగిస్తూ, భయపెడుతున్నారు. సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని చౌదర్‌పల్లి, ఎనగుర్తి గ్రామాల్లో చిన్న, సన్నకారు రైతులకు చెందిన అసైన్డ్ భూములను కొంతమంది దళారులు తమ పేర్లపైకి పట్టాలుగా మార్పిడి చేసుకుంటున్నట్లు స్థానికంగా చర్చనీయాంశమైంది. చట్టం ప్రకారం అసైన్డ్ భూముల్ని అమ్మడం, కొనడం నేరం. సామాన్య రైతులకు సంబంధించిన భూముల వివరాలు ఆన్‌లైన్‌లో ఇతరుల పేర్లపైకి మారినట్లు సమాచారం. ఎలాంటి అడ్డంకులు లేకుండా ఈ దందా సాఫీగా జరుగుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంట్లో రెవెన్యూ అధికారులకు భారీ మొత్తంలో వాటాలు అందుతున్నట్లుగా స్థానికుల నుంచి తీవ్రస్థాయిలో ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి



నవ తెలంగాణ -గజ్వేల్

కేంద్రంలోని బీజేపీ అనుసరిస్తున్న మతోన్మాద కార్పొరేట్ విధానాలను ప్రతిఘటించాలని, మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఆర్బిఎల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు జె మల్లికార్జున్ పిలుపునిచ్చారు. రాణే బ్రేక్ లైనింగ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం బిక్షపతి అధ్యక్షతన గజ్వేల్ పట్టణంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రజలు, కార్మికులపై నిత్యవసర సరుకుల ధరలు పెంచుతూ భారం మోపుతుందన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులను చట్టాలను కాపాడుకోవాలని రాజ్యాంగం ప్రజాస్వామ్య వ్యవస్థల్ని రక్షించుకోవాలని బిజెపి ప్రభుత్వం ను ఓడించాలని పిలుపునిచ్చారు .మే 1 నుండి 7 వరకు కార్మికవాడల్లో గ్రామాల్లో వారోత్సవాలు నిర్వహించాలని కార్మికులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. పరిశ్రమలో మంచి వేతనం ఒప్పందం కు సంక్షేమ పథకాల అమలు కోసం కృషి చేస్తామని సీ ఐ టీ యూ రాష్ట్ర నాయకత్వం కృషి చేస్తుందని అన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ కార్మికులందరూ మే డే ఉత్సవాల్లో ఆట, పాట మాట, సేవ కార్యక్రమాలలో పాల్గొనాలన్నారు. కార్మికవర్గ దృక్పథం కలిగిన ఆలోచన కోసం పనిచేయాలని, దోపిడీలేని సమాజం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి నాయకులు ఏ స్వామి, రంగారెడ్డి, శ్రీనివాస్, మల్లయ్య సాజిద్, రవికుమార్, రమేష్ ,వెంకట్రావు, గోపాల్, చంద్రశేఖర్ రెడ్డి, నర్సింలు పాల్గొన్నారు.

రైతులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-చేర్యాల : చేర్యాల మండలంలోని నాగపురి, గండికుంట, పోతిరెడ్డిపల్లి, పెదరాజుపేట గ్రామాల్లో వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న వరి పంటను ఆదివారం మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పరిశీలించి రైతులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడగండ్ల వర్షంతో చేతికి వచ్చిన పంటలు నష్టపోవాల్సి వచ్చిందని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర బృందాలను పిలిపించి ఎన్యూమరేషన్ చేయించి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.40 వేల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొమ్ము నరసింగరావు ,కొయ్యడ శ్రీనివాస్,లింగంపల్లి కనకరాజు ,వేల్పాద్రి అంజిరెడ్డి మల్లం శేఖర్, మల్లం బాలయ్య, రాగుల శ్రీనివాసరెడ్డి ,కాటం మల్లేశం,కాశెట్టి ఉపేందర్, జంబుల వెంకట్ రెడ్డి, జంగని రవి, తుప్పు నరసయ్య, మాజీ సర్పంచ్ కనకయ్య,మాజీ ఎంపీటీసీ కోటా వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ హవేలీ ఘనపూర్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులు పండించే ప్రతి వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తారని మెదక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాప సాయిలు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గాజిరెడ్డిపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,మెదక్ సొసైటీ చైర్మన్ హనుమంత రెడ్డి,బూరుగుపల్లి ఎంపీటీసీ అర్చన శ్రీనివాస్, సర్పంచ్ భాగ్యలక్ష్మి శ్రీనివాస్, మెదక్ సొసైటీ సీఈవో సాయి కిరణ్, ఉపసర్పంచ్ రవి ,వార్డు సభ్యులు, గాజిరెడ్డిపల్లి గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధమవ్వాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

విద్యార్థి వ్యతిరేక విధానాలపై విద్యార్థులందరూ సమరశీల పోరాటాలకు సిద్ధమవ్వాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ జిల్లా విద్య వైజ్ఞానిక శిక్షణా తరగతుల్లో భాగంగా నాలుగో రోజు ముగింపు సందర్భంగా 'విద్యార్థి ఉద్యమం మరియు నూతన విద్యా విధానం పై' తాటికొండ రవి బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014లో కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యపై గొడ్డలిపేటు వేసిందన్నారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులను చదువుకు దూరం చేసే విధంగా నూతన విద్యా విధానం తీసుకొచ్చారని ఆరోపించారు. దీనిపై అనేక పోరాటాలు ఎస్ఎఫ్ఐ చేయడంతో వెనక్కి అడుగు వేసి.. కరోనా సమయంలో దొంగ చాటున ఈ విద్యా విధానం తీసుకొచ్చిందన్నారు. ఒకే జాతి ఒకే భాష నినాదాలతో విద్యార్థులను మోసం చేస్తున్నదని మండిపడ్డారు. ఇంటర్‌లో ఉన్న వత్తి విద్య కోర్సులను తీసేసి హైస్కూల్లో విలీనం చేసి.. కార్మికులుగా మార్చడమే ఈ నూతన విద్య లక్ష్యమన్నారు. దీంతో సమాజంలో ఉన్న విద్యార్థులు బానిసలుగా మారడం తప్ప మరొక మార్గం లేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని వెనకి తీసుకోవాలన్నారు. లేని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను ఐక్యం చేసి ప్రభుత్వాన్నికి పుట్టగతులు లేకుండా ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అతిమేల మాణిక్ , జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లు మహేష్ రమేష్ ఉపాధ్యక్షులు సతీష్ సహాయ కార్యదర్శి రాజేష్, రజినీకాంత్, వాణి, కమిటీ సభ్యులు వంశీ, సుధాకర్, మల్లేష్, హరీష్, దుర్గాప్రసాద్, సునీత స్వరూప, నికిత, అఖిల, తదితరులు ఉన్నారు.

చెత్త కుప్పలో ప్రభుత్వ మందులు







- మంత్రి నియోజకవర్గంలో అధికారుల నిర్లక్ష్యం
- వృథా అవుతున్న కాలం చెల్లని మందులు
- అధికారుల పర్యవేక్షణ శూన్యం
- సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండల కేంద్రంలో ఘటన
- అధికారులపై చర్యలు తీసుకోవాలి ప్రతిపక్షాల డిమాండ్

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్ది ప్రజలకు మెరుగైన నాణ్యమైన వైద్యం అందించడానికి కృషి చేస్తోంది. ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వసతులు కల్పించడానికి సీఎం కేసీఆర్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు నిరంతరం కృషి చేస్తుంటే ఇక్కడ వైద్య అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్కన గల డంప్ యార్డ్ వద్ద ఉచితంగా ప్రభుత్వం సరఫరా చేస్తున్న విలువైన మందులను చెత్తకుప్పలో పడేశారు. ప్రజల కోసం ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుంటే విలువైన మందులను చెత్త కుప్పలో పడేయడం ఏంటని స్థానికులు వాపోతున్నారు. విలువైన మందులను రోగులకు ఇవ్వకుండా రోడ్డుపాలు చేయడం విచిత్రంగా ఉందని పేర్కొంటున్నారు. చెత్తకుప్పలో పడేసిన మందులు వచ్చే సంవత్సరం దాకా పని చేస్తాయి. సంబంధిత అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా విలువైన మందులు రోడ్డుపాలవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అధికారులను సస్పెండ్ చేయాలి



ప్రజలకు అందించాల్సిన మందులు చెత్త కుప్పలో పడేసి రోడ్డుపాలు చేయడం సిగ్గుచేటు. విలువైన మందులను రోడ్డుపాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి.

– గౌటీ బాబేష్, కాంగ్రెస్ రాష్ట్ర ఫిషర్మెన్ సెక్రెటరీ

చర్యలు తీసుకుంటాం

ఈ విషయంపై ఫోన్లో సిద్దిపేట జిల్లా వైద్య శాఖ అధికారిని వివరణ కోరగా మందులు బయట పడేయడానికి వీలు లేదు. చివరి తేదీ మూడు నెలల కంటే ముందే వేరే సెంటర్‌కు పంపాలి లేదా తేదీ అయిపోయిన వాటిని థర్మా కంపెనీకి అందించాలి. మందులను పడేసిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటాం.

– కాశీనాథ్, జిల్లా వైద్య శాఖ అధికారి

రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలి



నవ తెలంగాణ-కొమరవెల్లి

అకాల వర్షాలు, వడగళ్ల వానలతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని అయినా పూర్ గ్రామంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు పర్యటించి అకాల వర్షాలు వలన దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. రైతులను అడిగి పంట నష్టం వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మూడ్ శోభన్ మాట్లాడుతూ చేతికొచ్చిన పంట భూమి పాలైందనిజిల్లాలో అకాల వర్షాలు, ఈదురు గాలులు, వడగండ్ల వానలతో పంటలు దెబ్బతిని రైతాంగం తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వరి, మామిడి, తదితర పంటలకు వేలాది ఎకరాలలో నష్టం వాటిల్లిందని చెప్పారు. అప్పులు చేసి పంటలకు పెట్టుబడి పెట్టిన రైతులు నష్టపోయి దిక్కుతోచని స్థితిలో అల్లాడుతున్నారని చెప్పారు. పంటలకు జరిగిన నష్టాలను తక్షణమే నమోదు చేసి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. అన్ని పంటలకు పంటల బీమా పథకం వర్తింపజేయాలన్నారు. నష్టపోయిన రైతుల పంట రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వడగండ్ల వానలు పరిపాటిగా మారిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విపత్తు సహాయం కింద నిధులు విడుదల చేయాలని కోరారు. 2022-23 సంవత్సరంలో వానాకాలం, యాసంగి కలిసి రైతులకు రూ.6, వేల కోట్లు నష్టం వాటిల్లిందని అన్నారు. ప్రభుత్వం వెంటనే సర్వే చేసి ఆహారధాన్యాల కు ఎకరాకు రూ.25 వేలు, వాణిజ్య పంటల కు ఎకరాకు రూ. 40,000 పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ జిల్లా ఉపాధ్యక్షులు నక్కల యాదవ రెడ్డి, తేలు ఇస్తారి, ఆరుట్ల దయానంద్, ఆలేరు బాలయ్య, సాంబ యాదయ్య, లంబ చంద్రయ్య, హల్దీ స్వామి, తేలు కనకయ్య, వుల్లంపల్లి సాయిలు, సున్నం యాదగిరి తేలు నరసింహులు కానుగుల రాజు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం అందించాలి

తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి ఒగ్గు రాజు

నవతెలంగాణ-చేర్యాల



సిద్దిపేట జిల్లాలో పలుచోట్ల వడగండ్లవాన అకాల వర్షాలు పడి ఎక్కువగా వరి పంటలు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులతో సర్వే చేయించి తగిన నష్టపరిహారం అందించాలని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి ఒగ్గు రాజు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూమిలేని రైతులు భూమిని కౌలుకు తీసుకొని పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేస్తే వడగండ్ల వర్షంతో భారీగా నష్టపోయారని వారికి ఎలాంటి భరోసా కల్పించడం లేదని అన్నారు. ఇలాంటి పరిణామాల వల్లనే కౌలు రైతులు ఎక్కువగా ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అటువంటి రైతులకు రైతు బీమా లేకపోవడం చాలా బాధాకరమని, రైతుబంధు, ఎలాంటి సబ్సిడీలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, తెలంగాణ ప్రభుత్వం మాత్రం వందల వేల ఎకరాలు ఉన్న భూస్వాములకు రైతుబంధు, రైతు బీమా, సబ్సిడీ పనిముట్లు ఎన్నో రకాల సహాయ సహకారాలు ఈ ప్రభుత్వం ద్వారా భూస్వాములు లబ్ది పొందుతున్నారని అన్నారు. కౌలు రైతులకు న్యాయం జరిగేంత వరకు తెలుగుదేశం ప్రజలు, రైతుల పక్షాన పోరాటాలు నిర్వహిస్తామన్నారు. తక్షణమే నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

మల్లన్నసాగర్‌తో రాష్ట్రం సస్యశ్యామలం

మెదక్ ఎంపీ, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట



గంజి, మెతుకులు తాగి, అటుకులు బుక్కి తెలంగాణ ఉద్యమానికి ఊపిరులు ఊదిన ఘనత మన దుబ్బాక నియోజకవర్గ కార్యకర్తలకే దక్కుతుందని మెదక్ ఎంపీ, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్య క్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని గుడికందుల గ్రామంలో ఇటీవల మరణించిన మాజీ సొసైటీ డైరెక్టర్ బైండ్ల రామ స్వామి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామారం గోపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఎంపీ పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. అనంతరం బుధవారం కాన్గల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మరుపల్లి శ్రీనివాస్ గౌడ్ మృతి చెందిన విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించారు.శ్రీనివాస్ గౌడ్ అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు.శ్రీనివాస్ గౌడ్ భార్య సుమలత, కుమార్తె ప్రియదర్శిని, తల్లి భాగ్యమ్మ లను ఓదార్చారు.రూ. 20 వేల ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్య కర్తల కుటుంబాలను అండగా ఉంటామని అన్నారు.అనంతరం తొగుటలో గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సిలివేరి శ్రీనివాస్ గౌడ్ తండ్రి నర్సాగౌడ్ అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. కరువు కాటకాలకు నిలయమైన దుబ్బాక నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ చొరవతో సాగునీటి గోస తీరిందని ఎంపీ హర్షం వ్యక్తం చేశారు. కాన్గల్ పెద్ద చెరువు వద్ద నిర్మిస్తున్న గంగమ్మ ఆలయాన్ని సందర్శించారు. కాన్గల్ గ్రామంలో మే 4 నుండి నిర్వహించనున్న పెద్దమ్మ వార్షికోత్సవం ఆహ్వాన పత్రికను ముది రాజ్ సంఘం ప్రతినిధులు ఎంపీ కి అందించారు. దుబ్బాక సమగ్ర అభివృద్ధే లక్ష్యమని ఎంపీ తెలిపారు. వాగ్గడ్డ నుండి జప్తిలింగారెడ్డిపల్లి మీదు గా పెద్ద చెప్యాల వరకు జరుగుతున్న బీటీ రోడ్డు రిన్యూవల్ పనులను జప్తిలింగారెడ్డి పల్లిలో ఎంపీ పరిశీలించారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, సొసైటీ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణా రెడ్డి, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ నమిలే భాస్కర చారి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బక్కి వెంకటయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరి మల్లారెడ్డి, సర్పంచ్ లు ఎం. ప్రేమల చంద్రారెడ్డి, గంగనిగల్ల మల్లయ్య, తోయేటి ఎల్లం, సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మాదాసు అరుణ్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు పులి రాజు, కనకయ్య,సిలివేరి శ్రీనివాస్ గౌడ్,తగరం అశోక్, నంట పరమేశ్వర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్, నాయకులు సుతారి రమేష్, రమేష్ గౌడ్,కాముని లక్ష్మీనారాయణ, అనిల్,మంగ యాదగిరి,మహేష్ పాల్గొన్నారు.

కోట మైసమ్మ రోడ్డుపై అధికారుల నిర్లక్ష్యం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య

నవ తెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ పట్టణంలో కోట మైసమ్మ రోడ్డును పూర్తి చేయడానికి అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, దీనిపై ఉద్యమానికి కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. ఆదివారం కోట మైసమ్మ రోడ్డును ఆయన కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. కిలోమీటర్ కూడా లేని రోడ్డు మూడు సంవత్సరాలుగా అధికారులు, పాలకులు ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్నారని మండిపడ్డారు. 15 రోజుల్లో రోడ్డును పూర్తి చేయకపోతే ఉద్యమ కార్యాచరణను రూపొందించి ప్రజలతో ఉద్యమానికి దిగుతామన్నారు. మున్సిపల్ అధికారులు, విద్యుత్ అధికారులు, మున్సిపల్ పాలకవర్గం, రోడ్డు భవనాల శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వివరిస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గ కేంద్రంలో కిలోమీటర్లు కూడా లేని రోడ్డు మూడు సంవత్సరాలు గడుస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. గజ్వేల్ పట్టణంలో ఇంద్ర గాంధీ విగ్రహం నుంచి కోట మైసమ్మ ,పాండవుల చెరువుకు వెళ్లే దారిని వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ రోడ్డు పనులు నత్తనడకన సాగుతున్నాయని ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు వెంటనే పూర్తి చేస్తామని చెబుతున్న ఆచరణలో ముందుకు వెళ్లడం లేదని అన్నారు. ఈ రోడ్డులో చాలా ఇళ్లను కూల్చివేసి నెలలు గడుస్తున్న పనులు సాగడం లేదు దీంతో ఈ రోడ్డుపై నుండి వాహనాలు వెళుతున్న క్రమంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇళ్లలోకి దుమ్ము వెళ్లడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. దీంతో ప్రజలకు డ్యూటీలకు వెళ్లాలన్న, అవసరాల కోసం ఇతర ప్రాంతాలకు తయారై వెళుతున్న క్రమంలో బట్టలు మొత్తం దుమ్ముతో తీవ్రమైన అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని రోడ్డు నిర్మించాలనీ లేనిచో ప్రజలను సమీకరించి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఇల్లు కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇచ్చి ఆదుకోవాలన్నారు. పట్టాలు కూడా వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ప్రాతినిధ్య వహిస్తున్న గజ్వేల్ మున్సిపల్ పట్టణంలో ఈ దుస్థితి ఏమిటో అర్థం కావడం లేదని ఆయన అన్నారు. వెంటనే రోడ్డును పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీ పీ ఐ(ఎం) మండల కార్యదర్శి రంగారెడ్డి, నాయకులు అఫ్జల్, నాగరాజు తదితరువలన్నారు.

ప్రారంభానికి నోచుకోని మరుగుదొడ్లు

- ప్రయాణికుల కోసం రూ.10 లక్షలతో నిర్మించిన మరుగుదొడ్లు

నవతెలంగాణ జగదేవపూర్

సుదూర ప్రాంతాల నుంచి బస్సుల ద్వారా ప్రయాణించే సామాన్య ప్రజలకు ప్రభుత్వ సొమ్ము ద్వారా నిర్మించిన మరుగుదొడ్ల సౌకర్యాలు ఉన్న బాధలు తప్పడం లేదని వాపోతున్నారు. సీఎం కేసీఆర్ సొంత నియోజకవర్గం జగదేవపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్‌లో రూ.10 లక్షలతో నిర్మించిన మరుగుదొడ్లు కనీసం ప్రారంభానికి నోచుకోకపోవడంతో ప్రయాణికులు అనేక అవస్థలు పడుతున్నారు. బస్టాండ్ నిర్మించి ఏండ్లు గడుస్తున్నా అందులో కూర్చోవడానికి కుర్చీలు ఏర్పాటు చేయలేదు. స్థానికంగా కొందరు దాతలు కుర్చీలను అందజేసి ప్రయాణికులకు కూర్చోవడానికి సౌకర్యాన్ని కల్పించారు. బస్సుల కోసం ఎదురు చూసే వాళ్లకోసం కనీసం మూత్రశాల లేకపోవడంతో గడా నిధుల నుంచి మరుగుదొడ్లు నిర్మించారు. రూ.10 లక్షలు వెచ్చించి మరుగుదొడ్లు నిర్మించినప్పటికీ ప్రారంభానికి నోచుకోకుండానే శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. కాంట్రాక్టర్ పూర్తిస్థాయిలో పనులు చేయకుండా వదిలేశారు. డోర్లు బిగించలేదు. వాష్‌బేషన్ బిగించకుండానే పనులు మధ్యలో ఆపేశారు. అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్లను అసాంఘీక కార్యకలాపాలకు వినియోగిస్తున్నారు.



ఆకతాయిలు, ధూమపానం, మద్యపానం చేసేవారికి అడ్డాగా మారాయి. సీఎం కేసీఆరట్ సొంత నియోజకవర్గం జగదేవపూర్‌లోనే ఇలాంటి పరిస్థితి ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా బస్టాండ్ల పరిస్థితిని ఊహించుకోవచ్చని ప్రయాణికులు వాపోతున్నారు. స్థానిక బస్టాండ్‌లో ప్రయాణికులు తాగడానికి కనీసం తాగునీరు లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సమస్య నిజమే..



బస్టాండ్ వద్ద మరుగుదొడ్లు కొంచెం దూరంగా ఉన్నాయి. సమస్య ఉన్న విషయం నిజమే. మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచడానికి ఒక మనిషిని ఏర్పాటు చేస్తాం. తొందర్లోనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

– గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ సురేఖ



పంచాయతీకి అప్పగించాం



బస్టాండులో మరుగుదొడ్లు నిర్మించిన విషయం కాస్తమే. గతంలోనే గ్రామ పంచాయతీకి మరుగుదొడ్లను అప్పగించాం. నిధులు సకాలంలో రానప్పటికీ పనులు పూర్తి చేసి అప్పగించాం. మరుగుదొడ్ల మెయింటెనెన్స్ బాధ్యత వారే చూసుకోవాలి.

– ఆలేటి సంతోష్ రెడ్డి కాంట్రాక్టర్

కనీసం తాగునీరు లేదు



వేరే గ్రామాల నుంచి వచ్చి పోయే వారికి మరుగుదొడ్ల విషయంలో చాలా ఇబ్బంది ఏర్పడుతుంది. కనీసం తాగడానికి మంచినీరు లేదు. నాయకులు ఒక్కసారి బస్టాండ్‌లో 2 గంటలు కూర్చుంటే తెలుస్తుంది ప్రయాణికుల బాధలు.

– కటికెల ఓం ప్రకాష్, బిఎస్పీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు

ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉండే రంగాన్ని ఎంచుకోవాలి

ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్



గతంలో లాగా ఇంజనీ రింగ్ విద్యకు ఆదరణ తగ్గింద ని, యువత ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉండే రంగాలను ఎంచుకొని రాణించాలని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 75 సంవత్సరాల వజ్రోత్సవా కార్యక్రమానికి ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్ లో మూడు కోట్లతో ఆడిటోరియం త్వరలో నిర్మిస్తానని హామీ ఇచ్చారు.హుస్నాబాద్ ప్రాంతానికి మంచి ఎడ్యుకేషన్ విద్య వ్యవస్థను నెలకొల్పేందుకు కృషి చేస్తానన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉండే వైద్య రంగలోవెటర్నరీ, పారామెడికల్, నర్సింగ్, వ్యవసాయ రంగం అగ్రికల్చర్ కోర్సులను ఎంచుకోవాలన్నారు. హుస్నాబాద్ ప్రభుత్వ పాఠశాలకు గుర్తింపు కోసం పాఠశాల పూర్వ విద్యార్థుల కలెక్షన్ ఫండ్ తో ప్రత్యేక పదో తరగతి చదువుకున్న విద్యార్థులకు పథకాలు, గోల్డ్ మెడల్ అందిస్తే విద్యలో రాణిస్తారని అన్నారు. పాఠశాల ఏర్పడి 75 సంవత్సరాల లో ఎంతోమంది విద్యను అభ్యసించి పదవి విరమణ పొందడం గర్వకారణం అన్నారు. నేటికీ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుగా కొనసాగడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి హరీశ్‌రావు

నవ తెలంగాణ కొండపాక



మండల కేంద్రమైన కొండపాక గ్రామానికి చెందిన ఎర్ర మైన లక్ష్మీనారాయణ గత కొద్ది రోజుల క్రితం మరణించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర వైద్యారోగ్య ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వారి కుటుంబ సభ్యులకు అధైర్య పడద్దని మీ కుటుంబానికి అండగా ఉంటానని తెలిపాడు ఏ ఆపద వచ్చిన తనకు సమాచారం అందించాలని తెలిపారు అదేవిధంగా మృతుని కుమారులు ఇద్దరికీ భవిష్యత్తులో ఏ విధమైన సహాయమైనా అందిస్తానని తెలిపారు మంత్రి వెంట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ దుర్గయ్య స్థానిక సర్పంచ్ మాధురి టిఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు అనంతుల ప్రశాంత్ చిట్టి దేవేందర్ రెడ్డి బొద్దుల కనకయ్య మంచాల కనక రాములు ఆరుట్ల కనకయ్య తదితరులు ఉన్నారు

రైతులకు నష్టపరిహారం అందించాలి

నవతెలంగాణ-చేర్యాల



అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.40 వేలు సహాయం అందించి రైతు పంట రుణాలను పూర్తిగా మాఫీ చేసి కొత్త రుణాలు అందించాలని రైతు సం ఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం కురిసిన వడగండ్ల వర్షానికి చేర్యాల మండలంలోని వీరన్నపేట, సుంచనకోట, కడవేరుగు, పోతిరెడ్డిపల్లి, పెద్దరాజుపేట, నాగపురి, శభాష్‌గూడెం గ్రామాలలో భారీ నష్టం జరిగింది. ఈ గ్రామాలను తెలంగాణ రైతు సంఘం, సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి రైతుల పొలాల్లో నష్టపోయిన తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా శోభన్ నాయక్ మాట్లాడుతూ మండలంలో వేలాది ఎకరాల లలో వరి పంట, మామిడితోటలు, కూరగాయల పంటలు వడగండ్ల వర్షానికి పూర్తిగా ధ్వంసం అయ్యాయని ఈ రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన భారీ విపత్తును అంచనా వేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించడంలో అధికారులు వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి రైతుల పేర్లను నష్టపోయిన పంట విస్తీర్ణాన్ని ప్రభుత్వానికి నివేదిక పంపాలని అన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి చెట్టి పల్లి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, మోకు దేవేందర్ రెడ్డి, పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి, ఎస్డి ఇస్మాయిల్, గర్నపల్లి చంద్రం, గొర్రె శ్రీనివాస్, పండుగ యాదగిరి, ఎండి కరీం, చిమ్మ చంద్రం, బైర లింగయ్య, బోకురు చిన్న మల్లారెడ్డి, భీమ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పట్టాలు ఇచ్చిన ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

నవ తెలంగాణ కొమురవెల్లి



పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలలో డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. ఆదివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల ప్రాంతానికి భగత్ సింగ్ నగర్‌గా నామకరణ చేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి మాట్లాడుతూ 213ఏ సర్వే నెంబర్ గత ప్రభుత్వం 1999లో పేదలకు ఇచ్చిన స్థలంలో డబల్ బెడ్ రూమ్‌లు నిర్మించా లని డిమాండ్ చేశారు. అనంతరం భగత్ సింగ్‌నగర్ బోర్డును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర సహాయకార్యదర్శి మూడ్ శోభన్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్, అయినా పూర్ మాజీ సర్పంచ్ ప్రమీలా, మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు దాసరి ప్రశాంత్, అత్తిని శారదా, మండల నాయకులు తెలు ఇస్తారి, నరేష్ పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి

నవతెలంగాణ కొమురవెల్లి



వడగండ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరపున ఆదుకుంటామని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం వడగళ్ల వానకు నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 3500 ఎకరాలు వరి పంట నష్టపోయినట్టు ప్రాథమిక అంచనాలు ఉన్నాయని పంట నష్టపోయిన రైతులు పూర్తి వివరాలతో అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం రైతుబంధు ద్వారాపెట్టుబడి సాయం చేసినప్పటికీ ప్రస్తుతం నష్టపోయిన రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గీసా బిక్షపతి, జడ్పిటిసి సిద్ధప్ప, వైస్ ఎంపీపీ రాజేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తలారి కిషన్, మాజీ ఎంపిటిసి జయరాములు, పలు గ్రామాల సర్పంచులు రైతులు తదితరులు ఉన్నారు.

జూనియర్ మిస్ ఇండియా ఫైనల్‌కి మాన్యత

నవతెలంగాణ-సంగారెడ్డి



మండలంలోని ఫసల్వాది గ్రామానికి చెందిన పట్నం రవితేజ, రాధ దంపతుల కూతురు పట్నం మాన్యత జూనియర్ మిస్ ఇండియా 2023 ఫైనల్‌లో చోటు సంపాదించుకుంది. ఏప్రిల్ 27న ముంబైలో నిర్వహించే పోటీల్లో పాల్గొననున్నది. తెలంగాణ తల్లి వేషధారణలో కట్టు, బొట్టు, చేతిలో బతుకమ్మతో పట్నం మాన్యత అందరినీ ఆకర్షించింది. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ పట్నం మాణిక్యం మాట్లాడుతూ.. పట్నం మాన్యత జూనియర్ మిస్ ఇండియా పోటీల్లో ఫైనల్‌కి వెళ్లడం ఎంతో గర్వంగా ఉందన్నారు. తన తెలివితేటలతో అందరినీ ఆకర్షింప చేసి అతి చిన్న వయసులో ఇంతటి గొప్ప విజయం సాధించడం అభినందనీయమన్నారు. ఫైనల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

ఘనంగా శంకర్ సెట్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నారాయణఖేడ్

పీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ కృష్ణారెడ్డి నివాసంలో ఆదివారం నారాయణఖేడ్ మున్సిపల్ కౌన్సిలర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దారం శంకర్ సెట్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ సేటును పూలమాలలు, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్ రెడ్డి, గుండెరావు, అనిల్ పటేల్, సంజీవ్ పటేల్, హరీష్, అర్జున్, అల్లా హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ తల్లి జాతంలో అంజగౌడ్



నవతెలంగాణ-నారాయణఖేడ్

నియోజకవర్గ పరిధిలోని ర్యాకల్ గ్రామంలో గత ఐదురోజులుగా ఎల్లమ్మ జాతర ఘనంగా జరుతుతున్నది. అయితే ఆదివారం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజ గౌడ్ ఈ జాతరలో పాల్గొని.. ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం జాతర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంజ గౌడ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనిల్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, సత్య గౌడ్, సత్య నారాయణ గౌడ్, సాయ గౌడ్, పుణ్య గౌడ్, నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా శేఖర్



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా పోతరాజు శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దివారం మండల కేంద్రమైన జిన్నారంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్, అంబేద్కర్ సంఘాల నాయకులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు పోతారాజు శేఖర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయ సాధనకు సమిష్టిగా ముందుకు సాగుతూ.. మండలంలో అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టడానికి ప్రతి ఒక్కరి సహకారంతో కార్యాచరణలను చేపడతామన్నారు. అధ్యక్ష పదవి మరింతగా బాధ్యత పెంచిందని అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఆయన్ను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా స్వామి, బాబు, ప్రదాన కార్యదర్శి ప్రవీణ్, బాబు, కోశాధికారి పూడూ రు సుధాకర్, కార్యనిర్వాహన అధికారి తోట నర్సింగ రావ్, సంయుక్త కార్యదర్శి భాస్కర్, సలహాదారులు వినేష్, దుర్గయ్య,నరేష్, శ్రీనివాస్, ప్రదీప్, కార్యవర్గ సభ్యులు రాము,యాదగిరి, వీరేష్, డప్పు శ్రీను, తిరుపతి, నరేష్, నరేందర్, రవి,శ్రీకాంత్, బాలు, ప్రదీప్ పాల్గొన్నారు.

రేపటి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-హత్నూర

రేపు(మంగళవారం) జరగబోయే నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ హత్నూర మండలాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్‌లతీ ఈ సమావేశం ఉంటుందన్నారు. ఉదయం 9 గంటలకు ఆయా గ్రామ గ్రామపంచాయతీల్లో పార్టీ జెండా ఎగరవేసి 11 గంటలకు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరు భారీగా తరలిరావాలన్నారు.

ఘనంగా ఎంపీపీ వివాహ వార్షికోత్సవ వేడుకలు



నవతెంగాణ-జిన్నారం

జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నేత దమ్మ గౌని రవీందర్ గౌడ్ 25వ వివాహ వార్షికోత్సవ వేడుకలు జిన్నారం మండల పరిధిలోని తన స్వగ్రామమైన వావిలాలలో అదివారం ఘనంగా నిర్వహించారు. పటాన్చెరువు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ బృందంతో పాటుగా పలువురు రాజకీయనాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, అభిమానులు ఈ వేడుకల్లో పాల్గొని శుభా కాంక్షలు తెలిపారు.

పేదింటికి కేఎస్జీ సాయం



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని రాళ్లకత్వా తాండాకు చెందిన రవి తల్లి కమలమ్మ అనారో గ్యంతో మృతి చెందింది. ఈ విషయాన్ని పటాన్చె రు నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన వెంట నే స్పందించి రూ. 5వేల ఆర్థిక సాయాన్ని ఆదివారం అందించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్,వార్డ్ నెంబర్ సురేష్ ,కాంగ్రెస్ నాయకులు బాబులు, శ్రీనివాస్, బాల్‌రాజ్, శంకరయ్య, శ్రీరా ములు, వెంకటేష్, శివయ్య, సామయ్య, మస్తాన్, భాస్కర్, జనక్ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పల్లె నుండి పట్నం వరకు అంగరంగ వైభవంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటుచేసిన నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 25న ఉదయం 8 గంటలకు ప్రతి గ్రామం, వార్డుల్లో పండగ వాతావరణంలో పార్టీ జెండాలను ఎగరవేయాలని, గ్రామాలు, వార్డుల్లో జెండా పండుగ కార్యక్రమాన్ని ముగించుకొని, ఉదయం 10 గంటల కల్లా పటాన్ చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశ స్థలికి చేరుకోవాలని శ్రేణులకు సూచించారు. 25న రోజంతా పార్టీ నియోజకవర్గ ప్రతినిధుల సభ నిర్వహణ జరుగుతుందన్నారు. ప్రతినిధుల సభలో ప్రధానంగా పార్టీ ఆధ్వర్యంలో సాధించిన నియోజకవర్గ అభి వృద్ధి, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్ర మాలు, పార్టీ తరఫున చేపట్టిన కార్యక్రమాలన్నింటిని విస్తృతంగా చర్చించనున్నట్టు తెలిపారు. మహాసభకు 8 వేల మంది ప్రతినిధులు హాజరయ్యేలా లక్ష్యం నిర్దేశించుకోవడం జరిగిందని తెలిపారు. ప్రతి గ్రామం, వార్డు, డివిజన్ల నుండి భారీ సంఖ్యలో ప్రతినిధులు హాజరయ్యేలా చూడాలని ముఖ్య నాయకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు

నవతెలంగాణ-అమీన్‌పూర్

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరమని అమీన్‌పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ అన్నారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో స్థానిక కాలనీల వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక నాయకులు, కాలనీ వాసులతో కలిసి ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఎన్ఎన్‌జీ యువసేన ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ నరసింహగౌడ్‌కు యువకులు భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నరసింహా గౌడ్ మాట్లాడుతూ .. రోజు రోజుకి ఎండల తీవ్రత పెరుగుతుండడంతో ప్రజలందరూ తగిన జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ఎన్ఎన్‌జీ యువసేన ఆధ్వర్యంలో కాల నీలో చలివేంద్రాలు ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమన్నారు. మొదటిరోజులో భాగంగా మజ్జిగను వారి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్, వడ్లకాలప్ప, వివిధ కాలనీల వాసులు, ఎన్ఎన్‌జీ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

జిన్నారంలో క్రీడాకారులకు సమ్మర్ క్యాంప్





నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాల కళాశాల ప్రాంగణంలో వేసవి శిక్షణా శిబిరాల్లో భాగంగా క్రీడాకారులకు వివిధ క్రీడలకు సంభందించిన శిక్షణ ఉత్సాహంగా కొనసాగుతోంది. ఇక్కడ స్పార్కులేస్ క్రికెట్ సమ్మర్ క్యాంపు లాంటి శిబిరాలను ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందంటూ పలువురు క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేశారు. వేసవిలో ఇలాంటి శిబిరాలు క్రీడాకారులకు ఎంతో మేలు చేస్తాయని అభిప్రాయపడుతూ శిబిరంలో జిన్నారం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ నీలం సంజీవ క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీనివాస్ యాదవ్, ప్రిన్సిపల్ మధుసూధన్ రెడ్డీ, గాయత్రీ, సాంబ్య నాయక్, పరిశీలకులు లక్ష్మణ్, నిర్వాహకులు విష్ణుకాంత్ ఆచార్య,మహేష్, సందీప్, ఇంఛార్జీలు క్రాంతి, కృష్ణ,మాణిక్య రావు,ధర్మేందర్, స్థానిక నేతలు పాఠశాల సిబ్బంది విద్యార్థి బృందం పాల్గొన్నారు. వేసవి శిబిరంలో స్థానిక విద్యార్థి బృందాలు ప్రదర్శించిన బాస్కెట్బాల్, క్రికెట్ విభాగాలకు సంబంధించిన అద్భుతమైన ప్రదర్శన లు ఆహుతులను, క్రీడాకారులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

బాలింత, శిశువు మృతికి బాధ్యులైన వైద్యులపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

కాన్పు కోసం జిల్లా ప్రభుత్వాసత్రికి వచ్చిన బాలింతతో పాటు అప్పుడే జన్మించిన శిశువు మృతికి బాధ్యులైన వైద్యులపై చర్యలు తీసుకో వాలని టీడీపీ మెదక్ పార్లమెంట్ అధ్యక్షుడు ఇల్లెందుల రమేశ్ డిమాండ్ చేశారు. ఈ సందంర్భంగా సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రిలో వైద్యుల నిర్లక్ష్యంతో బాలింత, శిశువుల, పేషేంట్‌లు మృతి చెందడం సర్వసాధారమైందని ఆరోపిం చారు. ఇలాంటి ఘటనలు ఎన్ని జరిగినా బాద్యులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. అంతేకాకుండా ఆసుపత్రిలో రోగుల పట్ల వైద్యులు, సిబ్బంది దురుసుగా వ్యవహరిస్తున్నారన్నారు. కనీసం నాడి, చేయి పట్టి కూడా చూడడం లేదని ఆరోపించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మాత శిశు రక్ష ఆసుపత్రిలో బాలింతలకు సరిగా స్కానింగ్ తీయడం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా మంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు స్పందించి.. ఈ బాధ్యులైన వైద్యుల పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి సంఘటన పునరా వృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండలం శివానగర్ గ్రామానికి చెందిన ఎల్లపురం నర్సింలు అనే వ్యక్తికి ప్రమాదంలో కాలు విరిగింది. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నేత, చిట్కుల్ గ్రామ పంచాయతీ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంఆర్ పటాన్‌చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ వీర్నాల సత్యనారాయణ, నాయకులు గులాం దస్తగీర్, మల్లెల నరేష్ యాదవ్, జకీయోద్దీన్,పోలోబోయిన భిక్షపతి, రసూల్, తదితరులు పాల్గొన్నారు. ఈ సంద్భంగా నీలం మధుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



వివక్షతను వ్యతిరేకించిన అభ్యుదయ వాది బసవేశ్వరుడు

నవతెలంగాణ-నారాయణఖేడ్

సమాజంలో కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది బసవేశ్వరుడు అని ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని బసవేశ్వర చౌక్ వద్ద గల విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఈ సందంర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైందవ మతాన్ని సంస్కరించిన ప్రముఖుల్లో ఒకడు బసవేశ్వరుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ విజయ బుజ్జి, ఏఎంసీ చైర్మన్ తన ఇల్లు అభిషేక్ సెత్కర్, జెడ్పిటిసి రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మున్సిపల్ కో-ఆప్షన్స్ సభ్యులు లయిక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నగేష్, అనంతసాగర్ సర్పంచ్ రాజు, సర్పంచ్ కవితా సంజీవ్, నాయకులు శేఖర్, యువ నాయకులు విజయ్ పారిశెట్టి, భూమయ్య తదితరులు ఉన్నారు.



కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-గుమ్మడిదల

కాంగ్రెస్‌తోనే గ్రామాలభివృద్ధి సాధ్యమని పార్టీ మండలాధ్యక్షుడు పుట్ట నర్సింగరావు అన్నారు. మండలంలోని బొంతపల్లి, వీరన్నగూడెం గ్రామాల్లో కాంగ్రెస్ గ్రామ కమిటీని మండల నాయకుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బొంతపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షుడిగా ఎండి ఆజాం, వీరన్న గూడెం అధ్యక్షుడిగా పొన్నబోయిన రాజు, యూత్ అధ్యక్షులుగా కొమ్ము మల్లేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో పటాన్చెరువు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రతీ ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సురభి నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, మాజీ మండలాధ్యక్షులు మద్ది వీరారెడ్డి, మద్ది ప్రతాప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ గౌడ్, ఆంజనేయులు, మహిపాల్ రెడ్డి, ఇప్ప రాంరెడ్డి, నర్సింహ, పద్మ, వినోద్, ఆశం అశోక్ గౌడ్, సురభి కుమార్ గౌడ్, మోహన్, సాయిచందర్ నాయకులు సుదర్శన్, శివ, మల్లేష్, విక్రమ్ గౌడ్ శ్రీనివాస్ చారి, మహేష్ గౌడ్, శివరామ్ గౌడ్, కృష్ణ పాల్గొన్నారు.



ప్రశాంతంగా గురుకుల పరీక్ష

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారంలోని గిరిజన గురుకుల బాలుర రెసిడెన్షియల్ పాఠశాల కళాశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన తెలంగాణ గురుకుల పాఠశాలల కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ఐదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 400 మంది విద్యార్థులకు గాను 371 మంది హాజరైనట్టు ప్రిన్సిపాల్ మధుసూధన్ రెడ్డీ తెలిపారు. 29 మంది పరీక్షలకు గైర్హాజరయ్యారన్నారు. పరీక్షలు రాసిన వారిలో బాలురు 194 మంది బాలికలు 177 మంది ఉన్నారన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం పాలమాకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985-86 విద్యా సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి స్నేహితులు ఒకే చోట కలుసుకోవడంతో స్కూల్ ప్రాంగణం ఆనందంతో వెల్లివిరిసింది. పాఠశాలలో చేసిన అల్లరి, చిలిపి పనులు గుర్తు తెచ్చుకుంటూ సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పించిన గురువులు గోపాలకృష్ణ మూర్తి, రాజిరెడ్డి, నరసింహారెడ్డి అంజయ్యలను శాలువాతో సత్కరించి మెమోంటో అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి ఎల్లంకి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఎల్లంకి విద్యా సంస్థల నుంచి ప్రతి యేట గోల్డ్ మెడల్ అందజేస్తున్నామన్నారు. విద్యార్థులు చక్కగా చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



నవతెలంగాణ-తొగుట

రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశించారు. ఆదివారం తొగుట నుంచి వాగ్ గడ్డ మీదుగా జప్తిలింగారెడ్డి పల్లి గ్రామం వరకు 3 కిలో మీటర్ల రోడ్డు నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. గ్రామ సమీపంలో 300 మీటర్ల రోడ్డు నిర్మాణం పనులు మిగిలి పోయి ఉన్నాయని టీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు సిలివేరి మల్లారెడ్డి ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎంపీ సదరు కాంట్రాక్టర్‌తో మాట్లాడి గ్రామం వరకు రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం రోడ్లన్నీ పూర్తిగా రినివల్ చేస్తు న్న మన్నారు.ఆయన వెంట బక్కి వెంకటయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాం రెడ్డి, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, టీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు సిలివేరి మల్లా రెడ్డి, తదితరులు ఉన్నారు.

అంబలి వితరణ కేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ-సిద్దిపేట

సమాజ సేవలో కేఆర్ఆర్ ఫౌండేషన్ తనవంతు బాధ్యతను నిర్వహిస్తుందని కేఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల వంశీధర్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లాలోని లక్ష్మీ దేవి పల్లి స్టేజ్‌లో అంబలి కేంద్రాన్ని, చలివేంద్రాన్ని అలాగే సిద్దిపేటలోని నర్సాపురం చౌరస్తా దగ్గర అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పలు ప్రాంతాల్లో వేసవి తాపం నుంచి సేద తీరడానికి అంబలి కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికి క్రికెట్ కిట్లను అందజేసినట్లు ఆయన తెలిపారు. సమాజ సేవ చేయడంలో ఉన్న తృప్తి ఎందులోనూ ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్యాల బాల్ రాజ్, జెగ్గు మల్లారెడ్డి, కొండా రాజ్ కుమార్, ఏజాస్ పటేల్, సురేందర్ గౌడ్, యూసుఫ్, బొంబోతుల శ్రీనివాస్ గౌడ్, మహంకాళి రవి, చిన్న వెంకట్, కిరణ్, ఈశ్వర్, వెంకట్, రమేష్, గిరి, శ్రీకాంత్ వర్మ, శశి, మాదురి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విజయ డైరీతో రైతులకు మేలు



నవతెలంగాణ-నంగునూరు

విజయ డైరీలో పాలు పోసే రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు, ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యత ఉంటుందని నంగునూరు మండలం నర్మెట డైరీ అధ్యక్షుడు పుప్పాల నారాయణ, కార్యదర్శి ధన్‌రాజ్, కోశాధికారి రవీందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు నరసింహులు అన్నారు. ఆదివారం విజయ డైరీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా నర్సింలు, ఉపాధ్యక్షునిగా పెంటయ్య ప్రధాన కార్యదర్శులుగా రామచంద్రం, ఉప్పలయ్య, ప్రకాష్ రెడ్డి, చంద్రం, రాజరెడ్డి, రాములు ఎన్నికయ్యారు.

ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం



నవతెలంగాణ-మిరు దొడ్డి

వేసవి సమయంలో ప్రజలకు దాహం తీర్చేందుకు రుద్రారం గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద కీర్తిశేషులు తంగళ్ళపల్లి రాములు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు భైరవచారి అక్బర్ పేట భూంపల్లి మండలం రుద్రారం గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం ప్రారంభోత్సవానికి హాజరైన ఉపసర్పంచ్ పరశురాములు మాట్లాడుతూ ప్రజలకు వేసవిలో దాహం తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పోతారం రాజు. ఊస మురళి స్వామి. అభిలాష్ రావు. కానుగంటి భానుచందర్. అల్వాల స్వామి. మోతి నర్సిరెడ్డి. ఊస రమేష్. కరోబార్ రాములు, పరశురాములు, విఆర్ఏలు. గ్రామ యువకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని గౌరారం గ్రామ శివారులో బీఆర్ఎస్ గజ్వేల్ నియోజక వర్గంలోని నాయకులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిధులుగా హాజరైన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డికి, గ్రంథలయాల చైర్మెన్ లక్ష్మీ రెడ్డి ప్రభాకర్ రెడ్డికి, మాజీ చైర్మన్ ఎలక్షన్ రెడ్డికి సన్మానం చేశారు. అనంతరం డీసీసీబీ డైరెక్ట్ బట్టు అంజిరెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమ్మేళనంలో ఆత్మ చైర్మెన్ గుండా రంగారెడ్డి, ఉడేం కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, జాగృతి హైదరాబాద్ అధ్యక్షులు ఆనంతుల ప్రశాంత్, జడ్పీటీసీలు రామచంద్రం, పంగ మల్లేశం, ఎంపీపీ పాండు గౌడ్, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు నరేష్, ఎంపీటీసీ ఫోరమ్ అధ్యక్షులు లింగారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, నూనె కుమార్, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, వైస్ పాక్స్ చైర్మెన్ అమరేందర్, వర్గల్ మాజీ పార్టీ అధ్యక్షులు నాగరాజు, కొండపోచమ్మ డైరెక్టర్ లక్ష్మణ్ రాజు, బాలకృష్ణ, ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆందోళన చెందొద్దు.. ప్రతిగింజా కొనుగోలు చేస్తాం



తడిచిన ధాన్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ : హుస్నాబాద్ నియోజకవర్గ ప్రాంతాలోని వరి ధాన్యం తడిచిందని రైతులు ఆందోళన చెందవద్దని ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే సతీష్ కుమార్ మార్కెట్ యార్డులో తడిచిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతులు అధైర్య పడొద్దని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా, భరోసా ఉంటుందని ఎమ్మెల్యే సతీష్ కుమార్ తెలిపారు. వరి ధాన్యంతో పాటు తడిసిన మక్కలు, పొద్దు తిరుగుడు ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. హుస్నాబాద్ వ్యాప్తంగా తడిచిన ధాన్యాన్ని అంతా కొనే విధంగా ప్యాడీ క్లీనర్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని రైతులకు భరోసా కల్పించాలని ప్రతి మండల ప్రజాప్రతినిధులకు సూచించారు. మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ భూక్య మంగ, ఎంపీపీలు లకవత మానస సుభాష్, మాలోతు లక్ష్మీ బీలు నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రాం రెడ్డి, అక్కన్న పేట మండల అధ్యక్షుడు పేసరు సాంబరాజు , మున్సిపల్ వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు భాగ్యరెడ్డి, బోజు రమాదేవి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలి

నవతెలంగాణ-జగదేవపూర్

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ జెండావిష్కరణ కార్యక్ర మలు చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మంత్రి హరీష్ రావు , ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు, యాదవరెడ్డి దేశపతి శ్రీనివాస్, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, జగదేవపూర్ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బుద్ద నాగరాజు, కొండపోచమ్మ టెంపుల్ చైర్మన్ జంబుల శ్రీనివాసరెడ్డి, జగదేవపూర్ మాజీ సర్పంచ్ కొంపల్లి కరుణాకర్, ఎంపీటీసీల ఫారం జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్ ఎంపిటిసి కొత్త కవిత శ్రీనివాస్ రెడ్డి,పీర్లపల్లి సర్పంచ్ యాదవ రెడ్డి పాల్గొన్నారు.

పోచమ్మ దేవాలయంలో మంత్రి పూజలు

నవతెలంగాణ-నంగునూర

నంగునూరు మండలం బద్దిపడగ గ్రామంలోని పోచమ్మ దేవాలయ పునర్ నిర్మాణంలో బాగంగా ఆదివారం మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, కుల పెద్దలు పసుపు నీళ్లతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా వచ్చి అభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మంత్రి హరీశ్‌రావు పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో వేముల ప్రశాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి సర్పంచ్ వేముల కొండల్ రెడ్డి, ఎంపీటీసీ జ్యోత్స నరసింహ్మ రెడ్డి, రాజేందర్, రాజుగౌడ్, చంద్రమౌళి, రమేశ్ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి భూ విరాళం

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని పోతారం గ్రామాభివృద్ధికి స్థానిక మ్యాదరి పద్మ బాలయ్య దంపతులు గుంట భూమిని గ్రామ పంచాయతీ పాలకవర్గం సమక్షంలో ఆదివారం విరాళంగా అందజేశారు. గ్రామాభివృద్ధికి భూవిరాళం అందజేసిన దంపతులకు సర్పంచ్ జెరిపోతుల రజిత, ఎంపీటీసీ మహేందర్ రెడ్డి,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపి శాలువా కప్పి సన్మానించారు. గ్రామస్తులు పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం చెల్లించేంతవరకు పోరాటం

ఎకరాకు 40వేల పరిహారం చెల్లించాలి

మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

నవ తెలంగాణ-కొమురవెల్లి



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంట నష్టపరిహారం చెల్లించేంతవరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం నిర్వహిస్తామని మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గురువన్నపేట, తపాసుపల్లి, ఐనాపూర్, పోసాన్ పల్లి, గ్రామాల్లో పర్యటించారు. అకాల వర్షాల వల్ల చేతికి వచ్చిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బృందాలను పిలిపించి ఎన్యూమరేషన్ చేయించి నష్టపోయిన రైతులకు ఎకరాకి రూ.40 వేల ఆర్థిక సాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కల్లాల్లో ఉన్న వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు. గతంలో వడగండ్లతో నష్టపోయిన రైతులకు కేసీఆర్ ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతుల వివరాలతో వ్యవసాయ అధికారులు జిల్లా యంత్రాంగం నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేయాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన ప్రతి రైతుకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొమ్ము నరసింగరావు, కొయ్యడ శ్రీనివాస్, లింగంపల్లి కనకరాజు, వల్లాద్రి అంజిరెడ్డి, మల్లం శేఖర్, మల్లం బాలయ్య, రాగుల శ్రీనివాస్ రెడ్డి, కాటం మల్లేశం, కాశెట్టి ఉపేందర్, జంబుల వెంకట్ రెడ్డి, జంగని రవి, తుప్పు నరసయ్య, మాజీ సర్పంచ్ కనకయ్య, మాజీ ఎంపీటీసీ కోటా వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రైతులు తదితరులు ఉన్నారు.

ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు

నవ తెలంగాణ-సిద్దిపేట

బసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బసవేశ్వరుడి జయంతి సందర్భంగా సిద్దిపేట పట్టణంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఆర్థిక, వైద్య ఆరోగ్య మంత్రి హరీశ్ రావు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.





నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లో ఆదివారం 890వ బసవేశ్వర జయంతి సందర్భంగా వీర శైవ లింగాయత్ లింగ బలిజ సమాజం ఆధ్వర్యంలో బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీతారామ ఉమామహేశ్వర దేవాలయం నుంచి పురవీధుల గుండా బైక్ ర్యాలీ తీసి కెనరా బ్యాంక్ వద్ద గల మహాత్మ బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. లింగ బలిజ సమాజం అధ్యక్షులు ఆకుల మళ్ళప్ప, అధ్యక్షులు కాసాని వీరేశం, ప్రధాన కార్యదర్శి బాలకుమార్ సుంకరి, ఉపాధ్యక్షులు జూకంటి ప్రభాకర్, అమరవాది ప్రభాకర్, కోశాధికారి ఎగ్గిడి రాజు, సహాయ కార్యదర్శులు కీల కుమార్, సోమేష్, శ్యామ్ పటేల్ మధు, ఉపాధ్యాయుడు మల్లికార్జున్ ఆధ్వర్యంలో బసవేశ్వర స్వామి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, జెడ్పీటీసీ పంగ మల్లేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ జకియుద్దున్, మున్సిపల్ పాలక వర్గం సభ్యులు, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, మఠం శివకుమార్ వీరశైవ లింగ బలిజ సమాజం కార్యవర్గ సభ్యులు ఎగ్గిడి కుమారస్వామి, కుమార్, గాజుల శ్రీనివాస్, సుంకరి నరేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణం కమనీయం

కనుల పండువగా రంగనాథస్వామి కల్యాణం

హాజరైన ప్రజాప్రతినిధులు

అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

నవతెలంగాణ-మర్కుక్





సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన మర్కుక్‌లో గల రంగనాయక ఆలయ బ్రహ్మోత్సవాలు గత ఐదు రోజులుగా ఆలయ కమిటీ అధ్వర్యంలో అంత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన, అశ్వవాహన సేవ, అత్యంత విశేషమైన శ్రీ సుదర్శన హోమం ఆలయ పూజారులు దరూరి నరిసింహ్మచారి, శేషచారి, శ్రీచరణ్, కిరణ్, కీరిటి అధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అనంతరం శ్రీ గోదా రంగనాథస్వామి దివ్య కల్యాణ మహోత్సవం కనుల పండువగా సాగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. సుమారు 50 మంది దంపతుల జంటలు కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. కల్యాణ మహోత్సవానికి మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, హజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు అప్పాల మాధవశర్మ, కార్తీక్ శర్మ, ఆలయ చైర్మన్ తుప్పతి బిక్షపతి, ప్రధాన కార్యదర్శి రాజన్న గారి సుధాకర్ రెడ్డి, కోశాధికారి మొర్సు కరుణాకర్ రెడ్డి, శివలింగం, రాంరెడ్డి, హన్మంతరెడ్డి, సుర్వీ బాలనర్సయ్య, మహేశ్ రెడ్డి, మొర్సు భాస్కర్ రెడ్డి, గుండా శ్రీనివాస్ గుప్త, మొర్సు భాస్కర్ రెడ్డి, బబ్బూరి మల్లేషం గౌడ్, లక్ష్మారెడ్డి, టి.రమేష్ గుప్త, కుమార్ గుప్త, సుధాకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, శేఖర్ గుప్త, మొర్సు శ్రీనివాస్ రెడ్డి, టి.అజయ్ రెడ్డి, సాయిని మహేష్, పాపోల్ల రాజు, కర్రోల్ల నవీన్, విద్య సాగర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అంజిరెడ్డి, నాగిరెడ్డి, ప్రవీణ్ రెడ్డి, సంజీవరెడ్డి, బాపురెడ్డి, కిషోర్ రెడ్డి, పుట్ట రవి, శ్రీకాంత్ గౌడ్, రాజు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులున్నారు.

బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు భారీగా తరలిరావాలి



నవ తెలంగాణ -గజ్వేల్

ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచమే గర్వించదగ్గ యోధుడు అయిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ దౌల్తాబాద్ మండలం ఇందుప్రియలో ఈ నెల 28న ఆవిష్కరణ చేస్తున్నట్లు మాల మహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మైసరాములు తెలిపారు. ఆదివారం ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తా దగ్గర విడుదల చేశారు. ఈ నెల తేదీ 28వ నాడు సాయంత్రం నాలుగు గంటలకు, మండలం దౌల్తాబాద్ ఇందుప్రియల్లో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఉంటుందన్నారు. కార్యక్రమానికి జాతీయ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయి చందు, అదేవిధంగా వివిధ ప్రజా సంఘాలు, ప్రజా నాయకులు ప్రజలు అందరు తరలి వచ్చి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు నీరుడి స్వామి సూరంపల్లి కుమార్, సంబగ యాదగిరి, వేంపల్లి కుమార్, సంబగ సురేందర్, సుంచు వెంకటేష్, గొడుగుపల్లి పరశురాములు, సూరంపల్లి రామస్వామి, వేంపల్లి మహేష్, బదనాపురం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కుల రహిత సమాజం కోసం కృషి చేసిన మహనీయుడు బసవేశ్వరుడు

డీసీపీ మహేందర్

నవతెలంగాణ-కొమురవెల్లి



కుల రహిత సమాజం కోసం కృషిచేసిన మహనీయుడు మహాత్మా బసవేశ్వరుడని సిద్దిపేట డీసీపీ (అడ్మిన్) మహేందర్ అన్నారు. ఆదివారం మహాత్మా బసవేశ్వర 890వ జయంతి వేడుకలు ప్రభుత్వ ఆదేశాలతో మల్లన్న ఆలయంలో ఈవో బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీ మాట్లాడుతూ 12వ శతాబ్దంలోనే కుల,మత, వర్ణం, వర్గ వ్యవస్థను రూపుమాపడానికి నిశ్చయించుకున్న సాంఘిక విప్లవవాది బసవేశ్వరుడని, దళితులకు ఆలయ ప్రవేశం కల్పించాలని, మొట్టమొదటగా కులాంతర వివాహం చేసిన సంఘసంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై చంద్రమోహన్ యాదవ్, ఆలయ అధికారులు ఏఈఓ శ్రీనివాస్, నీల చంద్రశేఖర్, శ్రీనివాసశర్మ, ఆలయ స్థానాచారి పి. మల్లయ్య, ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, వీర శైవ లింగాయత్ రాష్ట్ర ధర్మ ప్రచార సంఘం ఉపాధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ఆలయ అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏండీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సాన వేణు



నవతెలంగాణ-బెజ్జంకి : మున్నూరు కాపు డెవలప్ మెంట్ ఫోరం(ఏండీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండల పరిధిలోని గుండారం గ్రామానికి చెందిన సాన వేణు రెండవ దఫా నియామకమయ్యారు. ఈ మేరకు ఏండీఎఫ్ రాష్ట్రాధ్యక్షుడు ఎడ్ల రవి అదివారం ప్రకటించారు. తన ఎన్నికకు సహరించిన ఏండీఎఫ్ రాష్ట్ర, జిల్లా, మండల కమిటీ సభ్యులకు సాన వేణు కృతజ్ఞతలు తెలిపారు.

పిడుగుపాటుకు ఆవు మృతి



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని ఆరెపల్లి గ్రామ చంద్రనాయక్ తండాలో శనివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి రైతు లావుడ్య లక్‌పతికి చెందిన ఆవు పిడుగుపాటుకు గురై మృత్యువాత చెందింది. సర్పంచ్ లావుడ్య సరోజన దెవేందర్ తెలిపిన వివరాల ప్రకారం ఉదయం వ్యవసాయ బావి వద్ద ఉన్న ఆవు పిడుగుపాటుకు గురై మృత్యువాత చెందిన తీరును చూసి రైతు బోరున విలపించాడన్నారు. ఆవు సుమారు రూ.70 వేల విలువ కలిగి ఉంటుందని, వ్యవసాయంపై ఆధారపడి ఉన్న రైతును ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ లావుడ్య సరోజన దెవేందర్ ప్రభుత్వాన్ని కోరారు.

బొడ్రాయి భూమి పూజ



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో సర్పంచ్ బైరగోని పుష్పలీల, వైస్ ఎంపీపీ మజ్జిక మొగిలి ఆధ్వర్యంలో ఆదివారం బొడ్రాయి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆకాంక్ష మేరకు త్వరలో నిర్వహించబోయే బొడ్రాయి పండుగ కోసం దుర్గమ్మ తల్లి గుడి నిర్మాణానికి భూమి పూజ చేశామని అన్నారు. గ్రామస్తులంతా కలసికట్టుగా బొడ్రాయి పండుగ నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతులకు పూర్తిస్థాయి పంట నష్ట పరిహారం అందించాలి

మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య



నవతెలంగాణ-చేర్యాల

మండలంలో శనివారం సాయంత్రం కురిసిన వడగండ్ల వర్షానికి పంటను నష్టపోయిన రైతులకు పూర్తిస్థాయి పంట నష్ట పరిహారం అందించాలని మాజీ మంత్రి, మాజీ పీసీసీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని నాగపురి, పెద్దరాజుపేట, పోతిరెడ్డిపల్లి గ్రామాలలో అకాల వడగండ్ల వర్షానికి గురైన వరి పంట నష్టాన్ని ఆదివారం మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య పరిశీలించి, రైతులను ఓదార్చారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ అకాల వర్షానికి వరి పంటలు పూర్తిగా దెబ్బతిని రైతులు నష్టపోయారన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కావడంతో రైతులు రోదిస్తున్నారని, ఈ ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయి నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గడిచిన 9 సంవత్సరాల కాలంలో ఈ ప్రభుత్వం ఒక్కసారి కూడా పంట నష్టాన్ని అందించలేదని ఇప్పటికైనా కళ్ళు తెరిచి జరిగిన పంట నష్టాన్ని గుర్తించి వెంటనే రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గిరికొండల్ రెడ్డి, చుంచనకోట గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, నరసయ్య పంతులు, ఎండి ఇక్బాల్, కౌన్సిలర్ ముస్త్యల, తార యాదగిరి పిఎసిఎస్ డైరెక్టర్ కొమ్ము రవి,ఎంపీటీసీ శ్రీధర్,రంగు శంకర్, మంచాల చిరంజీవులు, వెలుగల దుర్గయ్య అంబల నాగులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెండ మధు అన్నారు. ఆదివారం గజ్వేల్‌లో సీఎం మినీ క్యాంప్ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వచ్చే 2023 ఎన్నికల్లో తిరిగి భారత రాష్ట్ర సమితి అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఇందుకుగాను కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు ఏకతాటిపై ముందుకు వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంతో పాటు గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందని వారు చెప్పారు. మూడోసారి కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నుంచి పోటీ చేయాలని తామంతా కోరుకుంటున్నట్లు వారు చెప్పారు. ఈ నెల 25న జరిగే పార్టీ నియోజక వర్గస్థాయి కార్యకర్తల సమావేశంలో ముక్తకంఠంతో ముఖ్యమంత్రిని మరోసారి గజ్వేల్‌లో పోటీ చేసే విధంగా సంతకాలు చేసి మంత్రి హరీష్ రావుకు అందించడానికి చర్చిస్తున్నట్లు వారు చెప్పారు. స్థానిక మహతి ఆడిటోరియంలో గజ్వేల్ నియోజకవర్గం కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని మంత్రి హరీశ్‌రావుతో పాటు మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు యాదవ రెడ్డి, దేశపతి శ్రీనివాస్, ఫారుక్ హుస్సేన్, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి తదితరులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఎంపీపీ అమరావతి, జెడ్పిటిసి పంగా మల్లేశం, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశం గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, రైతుబంధు మండలాధ్యక్షుడు రాజిరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు చెరుకు చంద్రమోహన్ రెడ్డి, బయ్యారం సర్పంచ్ మద్దూర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గాలంక నర్సింలు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఆంజనేయులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, పార్టీ నాయకులు దయాకర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, బొల్లారం ఎల్లయ్య వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మార్కెట్ డైరెక్టర్లు, కొండపోచమ్మ డైరెక్టర్ నాచారం డైరెక్టర్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో ఈటెలకు గుణపాఠం తప్పదు

ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-సిద్దిపేట : కాంగ్రెస్ అధిష్టానంపై, నాయకులపై ఈటెల రాజేందర్ చేసిన వ్యాఖ్యలకు వచ్చే ఎన్నికల్లో ఆయనకు గుణపాఠం తప్పదని సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు ధర్పల్లి చంద్రం, బొమ్మల యాదగిరి, ముద్దం లక్ష్మి , పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్‌లు హెచ్చరించారు. మునుగోడు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌కు డబ్బులు ఇచ్చిందని ఆరోపించిన ఈటెల రాజేందర్ వ్యాఖ్యలను నిరసిస్తూ సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు సిద్దిపేటలో ఆదివారం ఈటెల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ అంటేనే అబద్దాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేందుకు అడ్డమైన ఆరోపణలు చేస్తూ, పబ్బం గడుపుతున్నాని మండిపడ్డారు. మతతత్వ పార్టీ అయినా బీజేపీని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. అసత్యమైన అబద్దపు ఆరోపణలు చేస్తూ రాజకీయ లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్న ఈటెల రాజేందర్‌కు తగదని హెచ్చరించారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్న భయంతో అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. జిమ్మిక్కులు, అబద్దపు వ్యాఖ్యలు చేసినా ప్రజలు కాంగ్రెస్‌కే పట్టం కట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి, గయాజుద్దీన్, పావని, స్వప్న, లక్ష్మీనరసవ, సరోజినీ, లలిత, లక్ష్మీ, స్రవంతి, రజిని, శ్యామల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-జగదేవపూర్ : జగదేవపూర్ మండల పరిధిలోని అంతాయిగూడెం గ్రామంలో రాష్ట్ర బీసీ రత్న అవార్డు గ్రహీత జగదేవపూర్ మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాగుల రాజు ముదిరాజ్, యువజన అధ్యక్షుడు, హేమ సురేష్, ముదిరాజ్, మండలం మహిళా అధ్యక్షురాలు కొన్ని జయమ్మ గార్ల ఆధ్వర్యంలో అంతాయిగూడెం గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా మామిండ్ల శ్రీనివాసు, యువజన అధ్యక్షులుగా క్యాసారం నర్సింలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారికి నియామక పత్రాలు అందజేసి వారికి శాలువాతో సత్కరించారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ముదిరాజులు ఎక్కువ శాతం ఉన్న రాజకీయపరంగా వెనుకబడి ఉన్నామని రాబోయే రోజుల్లో ముదిరాజులు సమిష్టిగా ముదిరాజుల అందరూ ఏకమై మన హక్కుల సాధనకై పోరాడుదామని సూచించారు. ఈ కార్యక్రమంలో నాచారం దేవస్థానం చైర్మన్, కొట్టాల యాదగిరి ముదిరాజ్, రాష్ట్ర బీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ముదిరాజు తెలంగాణ రాష్ట్ర మహాసభ యూత్ సెక్రెటరీ రంజిత్ ముదిరాజు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, యువజన అధ్యక్షులు, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తిగుల్‌లో బీఆర్ఎస్ పార్టీ బలోపేతనికి కృషి



నవతెలంగాణ-జగదేవపూర్

కార్యకర్తలే బీఆర్ఎస్‌కు బలం, బలగమని పార్టీ బలోపేతానికి కృషి పనిచేయాలని బీఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ కమిటి ఆత్మీయ సమ్మేళనం గ్రామ కమిటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలు పార్టీ బలోపేతానికి సైనికులా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలో బీఆర్ఎస్‌కు పూర్వ వైభవాన్ని తీసుకరావడానికి ప్రతి కార్యకర్త ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి తీసుకపోవాలని కోరారు. కార్యకర్తలే పార్టీకి కథనాయకులని, వారికి ఏ ఆపద వచ్చిన పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో రైతుబంధు మండల కో ఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్, భూమయ్య, ఉప సర్పంచ్ ఐలయ్య, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, సీనియర్ యూత్ నాయకులు వెంకట్ గౌడ్, దయానంద్ రెడ్డి, మదుసూదన్ చారి, లచ్చిరెడ్డి, అశోక్, వార్డు సభ్యులు అంజనేయులు, ఎల్లారెడ్డి, రాములమ్మ, రాజు, నాయకులు కిష్టయ్య, నర్సయ్య, ఉప్పలయ్య, ఈశ్వర్, మహేష్, చంద్రారెడ్డి, శ్రీధర్ రెడ్డి, నర్సింహారెడ్డి, దామోదర్ రెడ్డి, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.